DATE: 08-04-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 09

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

శుక్రవారం 08 ఏప్రిల్, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



తిమ్మాపూర్ ప్లాంట్‌లో కోకాకోలా ఎట్టుబడులు
600 కోట్ల పెట్టుబడులు పెటేందుకు ముందుకు

2లో



ఐటి కంపెనీల్లో డ్రగ్స్ ప్రకంపనలు
13 మంది ఉద్యోగులపై వేటేసిన పలు కంపెనీలు

2లో

## మోడీని గద్దెదించే వరకు

# విశ్రమించం

### ఉప్పుడు బియ్యం ఎగుమతి చేస్తూ తీసుకోమంటారా

- మోడీ ఇచ్చిన హామీలు మరిచాడా?
- కేంద్రం మెడలు వంచైనా ధాన్యం కొనిపిస్తాం
- సిరిసిల్ల ధర్నాలో మంత్రి కేటీఆర్ ఘాటు విమర్శలు
- ఆనాడు తెలంగాణ కోసం కొట్లాడాం
- ఇప్పుడేమో రైతుల కోసం పోరాడుతున్నాం
- ఉద్దేశ్యపూర్వకంగా రైతులకు ఇబ్బందులు
- ధాన్యం కొనేదాకా ఊరుకునేదిలేదన్న హరీష్ రావు
- వడ్ల కొనుగోళ్ల కోసం టీఆర్ఎస్ ఆందోళన
- రాష్ట్రవ్యాప్తంగా ధర్నా చేపట్టిన శ్రేణులు
- ఎక్కడిక్కడే ధర్నాలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

రాజన్న సిరిసిల్ల,ఏప్రిల్7: తెలంగాణ ప్రజలను, రైతులను అవమానించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌పై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చాయ్ పే చర్చ అని అధికారంలోకి వచ్చిన బీజేపీని తరిమికొట్టడం ఖాయమని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రజలకు నూకలు తినడం అలవాటు చేయాలని నోరు పారేసుకున్న గోయల్‌కు - మిగతా 5లో



## మళ్లీ ఓటింగ్!!

ఇమ్రాన్‌కు షాక్ ఇచ్చిన సుప్రీంకోర్టు

అవిశ్వాస తీర్మానాన్ని తోసిపుచ్చడం సరికాదన్న సుప్రీం

డిప్యూటీ స్పీకర్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమన్న న్యాయస్థానం



ఇస్లామాబాద్,ఏప్రిల్7: పాకిస్తాన్ ఆపద్ధర్మ ప్రధానమంత్రిగా కొనసాగుతున్న ఇమ్రాన్‌ఖాన్‌కు ఆ దేశ సుప్రీంకోర్టు షాకిచ్చింది. అవిశ్వాస తీర్మానాన్ని తోసిపుచ్చడం సరికాదని స్పష్టంచేసింది. పార్లమెంట్ సమావేశాల్లో డిప్యూటీ స్పీకర్ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని న్యాయస్థానం తీర్పిచ్చింది. రద్దయిన పార్లమెంట్‌ను తిరిగి పునరుద్ధరించి.. అవిశ్వాసంపై మళ్లీ ఓటింగ్ నిర్వహించాలని పాక్ - మిగతా 2లో

## గవర్నర్ వ్యవస్థను అవమానించిన తెలంగాణ ప్రభుత్వం

- వ్యక్తిగా తనకు గౌరవం అక్కర్లేదన్న తమిళిసై
- ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసహనం
- వరుసగా రెండోరోజూ కొనసాగిన గవర్నర్ పర్యటన
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ



న్యూఢిల్లీ,ఏప్రిల్7: ఢిల్లీపర్యటనలో ఉన్న తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వరుసగా రెండోరోజూ సంచలన కామెంట్స్ చేశారు. తనపై తెలంగాణ ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆరోపించారు. ప్రొటోకాల్ పాటించడం లేదని.. వ్యక్తిగతంగా తనను అవమానించినా భరిస్తానని, కానీ వ్యవస్థకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.రాజ్ భవన్, గవర్నర్ ను కావాలనే అవమానిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నప్పటికీ, నన్ను బీజేపీ నేత అని ఎల - మిగతా 2లో

## గవర్నర్‌తో మాకెలాంటి విభేదాలు లేవు

- ఆమెను ఎక్కడా అవమానించలేదే
- తనకుతానే ఇలా ఊహించుకుంటున్నారు
- గవర్నర్ కాకముందు ఆమె కూడా బిజెపి సభ్యులే కదా
- గవర్నర్‌తో వివాదంపై మంత్రి కేటీఆర్ స్పందన

సిరిసిల్ల,ఏప్రిల్7: గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌తో తమకు ఎలాంటి పంచాయితీ లేదని మంత్రి కేటీఆర్ తెలిపారు. గవర్నర్ అంటే తమకు గౌరవం ఉందని, ఆమెను ఎక్కడా అవమానించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ గవర్నర్‌తో వివాదంపై మంత్రి కేటీఆర్ తొలిసారి స్పందించారు. గవర్నర్ తనకు తానే ఊహించుకోకూడదని సూచించారు. గవర్నర్‌కు ఎక్కడ అవమానం జరిగిందో వెల్లడించాలని తెలిపారు. తనను ఇబ్బందిపెడుతున్నారని గవర్నర్ అంటున్నారని, అందంతా - మిగతా 2లో

## కేంద్ర ప్రభుత్వం యాసంగిలో వడ్లు కొనుగోలు చేయాలిసిందే

- సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్
- జగిత్యాలలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష
- దీక్షలో మహిళ రైతులు సైతం



జగిత్యాల, ఏప్రిల్ 7 ( ప్రజా మంటలు ) : తెలంగాణలో రైతులు పండించిన యాసంగి వడ్లు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని లేకుంటే రైతులతో ఉద్యమం చేయాల్సి వస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వం వేసంగి వరిదాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తు తెరాస ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని తహసిల్ చౌరస్తా ఆర్ డి ఓ కార్యాలయం ఎదురుగా రోడ్డు పైన రైతు నిరసన దీక్ష చేపట్టారు.ఈ దీక్షలో మహిళ రైతులు సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా - మిగతా 2లో

## భారత విద్యుత్తు సంస్థలపై చైనా గూఢచర్యం

వెల్లడించిన రికార్డెడ్ ఫ్యూచర్



న్యూఢిల్లీ,ఏప్రిల్7: ఉత్తర భారత దేశంలోని దాదాపు ఏడు ఇండియన్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్స్ పై చైనా ప్రభుత్వ అనుబంధ సైబర్ గ్రూపులు గూఢచర్యం చేసినట్లు అమెరికాలోని సైబర్ సెక్యూరిటీ గ్రూప్ 'రికార్డెడ్ ఫ్యూచర్' వెల్లడించింది.ఉత్తర భారత దేశంలో విద్యుత్తు ఉత్పత్తి, సరఫరా, గ్రిడ్ నియంత్రణ కోసం ఎప్పటికప్పుడు, నిరంతరం కార్యకలాపాలను నిర్వహిస్తూ ఉంటాయి. ఏయే పవర్ గ్రిడ్లపై చైనా సంస్థలు గూఢచర్యం చేశాయో ఫ్యూచర్ నిర్దిష్టంగా వెల్లడించలేదు. అయితే భారత్-చైనా మధ్య లడఖ్‌లో వివాదం జరుగుతున్న ప్రదేశానికి సమీపంలోనే ఈ - మిగతా 2లో

## టీపీసీసీ చీఫ్ హౌస్ అరెస్టు

### రేవంత్ సహా కాంగ్రెస్ నేతల గృహనిర్బంధం

ఉద్రిక్తంగా కాంగ్రెస్ విద్యుత్ సౌధ ముట్టడి

ధర్నాలకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

పోలీసుల తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు



- మహిళా కాంగ్రెస్ నేతకు గాయాలు
- ఆందోళనను అడ్డుకోవడం కాదు
- దమ్ముంటే విద్యుత్ చార్జీలు తగ్గించండి
- మాజీమంత్రి షబ్బీర్ అలీ డిమాండ్

హైదరాబాద్,ఏప్రిల్7: తెలంగాణ కాంగ్రెస్ నేతలు చేపట్టిన విద్యుత్ సౌధ ముట్టడి ఉద్రిక్తతలకు దారి తీసింది. మహిళా కాంగ్రెస్ నాయకులను పోలీసుల్ని అడ్డుకోవడమే ఉద్రిక్తతలకు కారణమైంది. పోలీసులకు, - మిగతా 2లో

## తెలంగాణలో పండే ప్రతి ధాన్యం గింజనూ కేంద్ర ప్రభుత్వం కొనాల్సిందే

- కేంద్రం ఒక్కో రాష్ట్ర రైతులను ఒక్కోలా పరిగణించకూడదు
- దేశ వ్యాప్తంగా ఒకే ధాన్యం సేకరణ విధానం ఉండాలి: ఎమ్మెల్సీ కవిత



హైదారాబాద్ ఏప్రిల్ 07(ప్రజా మంటలు) : దేశ వ్యాప్తంగా రైతులు చేసిన ఉద్యమంతో సాగు చట్టాలను వెనక్కి తీసుకున్నట్లుగానే తెలంగాణ లోని ప్రతి వరి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే ఢిల్లీ వీధుల్లో తెలంగాణ రైతులు ఉద్యమిస్తారని ఎమ్మెల్సీ కవిత కేంద్రాని హెచ్చరించారు.

దేశ వ్యాప్తంగా రైతులు చేసిన ఉద్యమం తో సాగు చట్టాలను వెనక్కి తీసుకున్నట్లుగానే తెలంగాణ లోని ప్రతి వరి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే ఢిల్లీ వీధుల్లో తెలంగాణ రైతులు ఉద్యమిస్తారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుపై అన్ని రాష్ట్రాల్లో ఒకే విధానం ఉండాలని ఎమ్మెల్సీ కవిత బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

130 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఆహార భద్రత ముఖ్యమని, భవిష్యత్తులో ఏదైనా సంక్షోభంతో ఆహార కొరత ఏర్పడితే ప్రపంచంలోని ఏ దేశమూ సాయం అందించలేదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఆహార భద్రత కోసమే ఏర్పడిన - మిగతా 2లో

## ప్రజానాడి




## షాంఘైలో విస్తరిస్తున్న కరోనా

### వ్యక్తిగత స్వేచ్ఛపై ఆంక్షలు



షాంఘై,ఏప్రిల్7: కొవిడ్ వైరస్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో చైనా దేశంలోని ఆర్థిక కేంద్రమైన షాంఘై నగరంలో ప్రజలకు సంచలన హెచ్చరిక జారీ చేశారు. వ్యక్తిగత ప్రైవసీని దెబ్బతీసేలా ఆదేవాలు ఇచ్చింది. కలిసి నిద్రించవద్దు, కౌగిలింతలు,ముద్దులు పెట్టుకోవద్దు...' అంటూ లాక్‌డౌన్ విధించిన షాంఘై నగరవాసులను హెచ్చరించారు. దీంతో సందడిగా ఉండే షాంఘై నగర వీధులు లాక్ డౌన్ ఆంక్షలతో ఖాళీగా కనిపిస్తున్నాయి. షాంఘై వీధుల్లో కేవలం ఆరోగ్య కార్యకర్తలు మాత్రమే కనిపిస్తున్నారు.కరోనా కట్టడి కోసం షాంఘై వాసులు కఠినమైన జీవితాన్ని గడుపుతున్నారు.చైనా దేశంలోని షాంఘై నగరం కరోనా వ్యాప్తికి హాట్ స్పాట్ గా మారింది. దీంతో నగరంలోని 26 మిలియన్ల మంది నివాసితులు ఇళ్లకే పరిమితం అయ్యారు.జంటలు కలిసి నిద్రించవద్దు, కౌగిలింతలు,ముద్దులు పెట్టుకోవద్దుకొవిడ్ ప్రబలకుండా పరిమితులు పాటించాలని కోరుతూ డ్రోన్లు తిరుగుతున్నాయి.ఇంటి కిటికీలను కూడా తెరవవద్దని కోరారు.'ఈ రాత్రి నుంచి జంటలు విడివిడిగా పడుకోవాలి, ముద్దు పెట్టుకోవద్దు, కౌగిలింతలు అనుమతించం, విడిగా తినాలి. ఆంక్షలు పాటిస్తున్నందుకు ధన్యవాదాలు'అని ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలు హౌసింగ్ సొసైటీ నివాసితులకు చెప్పారు.షాంఘై వీధుల్లో నాలుగు కాళ్ల రోబోలు గస్తీ తిరుగుతూ ఆరోగ్య ప్రకటనలు చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో కనిపించాయి.

# మళ్లీ ఓటింగ్!!

**మొదటిపేజీ తరువాయి..**

సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎల్లుండి అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోనున్నారు ఇమ్రాన్‌ఖాన్. సంక్షోభంలో ఉన్న ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌పై అవిశ్వాస తీర్మానాన్ని తిరస్కరించడానికి డిప్యూటీ స్పీకర్ ఖాసిం సూరి తీసుకున్న చర్య చట్టబద్ధతకు సంబంధించిన ముఖ్యమైన అంశంపై పాకిస్తాన్ సుప్రీం కోర్టు తన తీర్పును ఇచ్చింది. అవిశ్వాస తీర్మానాన్ని తిరస్కరిస్తూ డిప్యూటీ స్పీకర్ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. అది రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. ఏప్రిల్ 9 ఉదయం 10 గంటలకు నేషనల్ అసెంబ్లీలో ఇమ్రాన్ ఖాన్‌పై అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. తీర్పు అనంతరం కోర్టు బయట గో నియాజీ, గో నినాదాలు మిన్నంటాయి. అవిశ్వాస తీర్మానంలో ఇమ్రాన్ ఖాన్ ఓడిపోతే, విపక్షాలు కొత్త ప్రధానిని ఎన్నుకోవాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఏ సభ్యుడిని ఓటు వేయకుండా ఆపబోమని సుప్రీంకోర్టు తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో విపక్షాల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రజాస్వామ్యంలో అతిపెద్ద విజయం అని బిలావల్ భుట్టో అన్నారు. సుప్రీం కోర్టులో ఎన్నికల సంఘం ఎన్నికలకు మేం సిద్ధంగా ఉన్నామని సుప్రీంకోర్టులో తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి ఉమర్ అటా బండియాల్ నేతృత్వంలోని ధర్మాసనంలో జస్టిస్ ఎజాజ్–ఉల్ అహ్సాన్, జస్టిస్ మజర్ ఆలం ఖాన్ మియాంఖైల్, జస్టిస్ మునీబ్ అక్తర్, జస్టిస్ జమాల్ ఖాన్ మండోఖైల్ ఉన్నారు. ఈరోజు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు నిర్ణయాన్ని రిజర్వ్‌లో పెట్టింది. తీర్పు వెలువడే ముందు ఇమ్రాన్ ఖాన్ ఏ నిర్ణయం వచ్చినా అంగీకరిస్తామని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పుకు ముందు ఎన్నికల సంఘం బృందాన్ని కూడా పిలిపించింది. త్వరలో ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని సుప్రీంకోర్టులో ఎన్నికల కమిషనర్ బృందం తెలిపింది. అదే సమయంలో ఇమ్రాన్ ఖాన్ సన్నిహితుడు ఫవాద్ చౌదరి మాట్లాడుతూ.. ఏం జరిగినా చివరకు ఎన్నికలు జరగాల్సిందేనని అన్నారు. తీర్పు వెలువడకముందే సుప్రీంకోర్టు వెలుపల భద్రతను పెంచడంతోపాటు సుప్రీంకోర్టు బయట కూడా ప్రజల మధ్య గొడవ జరగడం చర్చనీయాంశమైంది.

## యూపిలో కొనసాగుతున్న అక్రమ కట్టడాల కూల్చివేత

లక్నో,ఏప్రిల్7: అక్రమ కట్టడాలకు పాల్పడిన వారిపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. బుల్డోజర్ల సాయంతో అక్రమ కట్టడాల కూల్చివేత ఉధృతంగా కొనసాగిస్తోంది. తాజాగా సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే షాజిల్ ఇస్లామ్ అక్రమంగా నిర్మించిన పెట్రోల్ బంక్‌ను బుల్డోజర్లు ధ్వంసం చేశాయి. తగిన ఆధార పత్రాలు చూపించాలని బరేలీ జిల్లా యంత్రాంగం ముందే నోటీసులు జారీ చేసినా ఇస్లామ్ చూపలేకపోయారు. దీంతో కూల్చివేత కొనసాగింది. మాఫియాపైనా యూపీ అధికారులు విరుచుకుపడుతున్నారు. గ్యాంగస్టర్స్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా మాఫియాతో సంబంధం ఉన్నవారి ఇళ్లను నేలకూలుస్తున్నారు. కాన్పూర్ వ్యాపారి మనీశ్ గుప్తా హత్య కేసుతో సంబంధం ఉన్న పోలీస్ ఇన్‌స్పెక్టర్ జగత్ నారాయణ్ సింగ్ ఇంటిని కూడా అధికారులు కూల్చివేశారు. ÷–రయాగ్ రాజ్‌లో సమాజ్‌వాదీ పార్టీ నేత అతీఖ్ అహ్మద్ అక్రమ కట్టడాన్ని కూడా అధికారులు బుల్డోజర్లతో కూల్చేశారు. ఇటీవలి ఎన్నికల సమయంలో యోగి ఆదిత్యనాథ్‌ను సమాజ్‌వాదీ అధినేత బుల్డోజర్ బాబాగా అభివర్ణిస్తూ ఎద్దేవా చేసేందుకు యత్నించారు. అయితే దీన్నే ఆయుధంగా తీసుకున్న యోగి ప్రచారంలో మాఫియాపై బుల్డోజర్లు దాడులు కొనసాగిస్తామన్నారు. ఇటీవలి ఎన్నికల్లో 403 స్థానాలకు గానూ బీజేపీకి సొంతంగా 255 స్థానాలు వచ్చాయి. ఎన్నికలకు ముందు నుంచే బీజేపీ సర్కారు మాఫియా నేతల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చడం ప్రారంభించింది. ఎన్నికల ఫలితాలు తమకు అనుకూలంగా రావడంతో యోగి అక్రమార్కులపై బుల్డోజర్లతో విరుచుకుపడుతున్నారు.

## గవర్నర్‌తో మాకెలాంటి విభేదాలు లేవు

**మొదటిపేజీ తరువాయి..**

అవాస్తవమని కేటీఆర్ అన్నారు.'కౌశిక్ రెడ్డి విషయంలో రాజకీయ నేపథ్యం ఉందని గవర్నర్ ఆమోదం తెలపలేదని తెలిసింది .గవర్నర్ గతంలో తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలు కాదా. గవర్నర్ అయ్యేందుకు రాజకీయాలు కావాలి కానీ ఎమ్మెల్సీకి ఎందుకు అడ్డు అవుతాయా అని అన్నారు. గతంలో నరసింహన్ గవర్నర్‌గా ఉన్నప్పుడు మాకు ఏ పంచాయితీ లేదు. ఇప్పుడు ఎందుకు సమస్య వస్తుంది' అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో గత కొంత కాలంగా కేసీఆర్ వర్సెస్ గవర్నర్ వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. హుజూరాబాద్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌ను వీడి టీఆర్ఎస్‌లో చేరిన పాడి కౌశిక్ రెడ్డిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రభుత్వం ఎంపిక చేసేందుకు ప్రతిపాదనలు పంపగా.. గవర్నర్ ఆ ÷ల్‌ను పెండింగ్‌లో పెట్టారు. అప్పటి నుంచి రాజ్‌భవన్, ప్రగతి భవన్ మధ్య వివాదం రాజుకున్నట్లు, గవర్నర్, కేసీఆర్ మధ్య గ్యాప్ పెరిగి పోయిందని సమాచారం. ఆ తర్వాత కూడా ఏ కార్యక్రమంలోనూ ఇద్దరు కలిసి పాల్గొనకపోవడంతో కేసీఆర్ గవర్నర్‌ను దూరం పెట్టారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల రాజ్‌భవన్‌లో నిర్వహించిన ఉగాది ఉత్సవాల్లోనూ కేసీఆర్ సహా టీఆర్ఎస్ మంత్రులు ఎవరూ హాజరు కాలేదు. దీంతో వీరిద్దరి మధ్య దూరం మరింత పెరిగినట్లైంది. ఈ విషయంపై గవర్నర్ కూడా పలు సందర్భాలలో మాట్లాడారు. రాష్ట్ర గవర్నర్‌కి కనీసం ప్రోటోకాల్ మర్యాదలు పాటించకుండా అవమానాలకు గురిచేశారని అన్నారు. తనపై తెలంగాణ ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆరోపించారు. వ్యక్తిగతంగా తనను అవమానించినా భరిస్తానని, రాజ్‌భన్‌ను గౌరవించాలన్నారు. ఇక ఇటీవల గవర్నర్‌తమిళిసై యాదాద్రి పర్యటనకు వెళ్తే కనీసం ఈవో స్థాయి అధికారి కూడా స్వాగతం పలకకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో గవర్నర్ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ కావడం.. రాష్ట్రంలో పరిస్థితులపై చర్చించారు.

## టీపీసీసీ చీఫ్

# హౌస్ అరెస్టు

**మొదటిపేజీ తరువాయి..**

కాంగ్రెస్ నేతలకు తోపులాట జరగడంతో కాంగ్రెస్ నాయకురాలు విద్యారెడ్డి కిందపడి పోయారు. దాంతో ఆమెకు గాయాలయ్యాయి. ఆమెను నిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు తమ ఆందోళనను తీవ్రతరం చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు.. గురువారం విద్యుత్ సౌధ ముట్టడికి పిలుపునిచ్చారు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని . విద్యుత్ సౌధ, సివిల్ సప్లై కార్యాలయాల ముట్టడించేందుకు యత్నించగా పోలీసులు అప్రమత్తమయ్యారు. దీనిలో భాగంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఆయన ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తెలంగాణ కాంగ్రెస్ ధర్నాలకు పిలుపు ఇచ్చింది. దీంతో తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలను గృహ నిర్భందం చేసారు. గురువారం సివిల్ సప్లై భవన్, విద్యుత్ సౌధ ముట్టడికి కాంగ్రెస్ పిలుపు ఇచ్చింది. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నుంచే కాంగ్రెస్ పార్టీ నేతలను పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తున్నారు. ముఖ్య నేతల ఇళ్ల వద్ద పోలీసులు భారీగా మోహరించారు. వారు బయటకు వస్తే అరెస్టు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చమురు, గ్యాస్, విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ విద్యుత్ సౌధ, సివిల్ సప్లై కార్యాలయాల ముట్టడికి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ శ్రేణులు ఎక్కడికక్కడే ధర్నాలు చేయాలన్న పిలుపు మేరకు పోలీసులు పలువురు కాంగ్రెస్ నేతలను గృహనిర్బంధం చేశారు. జూబ్లీహిల్స్ లోని రేవంత్ రెడ్డి ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఆయన ఇంటి వైపు ఉన్న రోడ్ల వద్ద బారికెట్లు పెట్టి దిగ్బంధం చేశారు. ఆయనతో పాటు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, సీనియర్ నేతులు షబ్బీర్ అలీ, మల్లురవి, దాసోజు శ్రవణ్, హర్కర వేణుగోపాల్, జక్క జడ్సన్, తదితరులను హౌస్ అరెస్ట్ చేశారు. ఇంధన ధరలతో పాటు విద్యుత్ ఛార్జీలు తగ్గించడం, యాసంగి ధాన్యం కొనుగోళ్లు చేసే దాకా కాంగ్రెస్ పోరాడుతుందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. విద్యుత్ సౌధ ముట్టడికి ఆయన పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. కాంగ్రెస్ శ్రేణులు ధర్నాలు చేయకుండా అడ్డుకోవడంపై రేవంత్ మండిపడ్డారు. టిఆర్ఎస్ రాస్తారెఒకోలు చేస్తుంటే పోలీసులు రోణ కల్పించి తమకేమో అడ్డంకులు సృషించడం దారుణమన్నారు. టిఆర్ఎస్ ద్వంద విధానాలను ఆయన ఎండగట్టారు. టిఆర్ఎస్ ఆందోళనలకు పోలీసులు రోణ కల్పించి, కాంగ్రెస్ చేస్తున్న ఆందోళనలను అడ్డుకోవడం దారుణమని కాంగ్రెస్ నేత,మాజీ మంత్రి షబ్బీర్‌అలీ అన్నారు. టిఆర్ఎస్ తన తప్పులను కప్పిపుచ్చుకునేందదుకు కాంగ్రెస్ చేస్తున్న ఆందోళనలను అడ్డుకుంటోందని అన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలపై ప్రజల దృష్టిని మళ్లించేందుకే వడ్ల రాజకీయం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ఉద్యమాలకు ప్రజల్లో వస్తున్న మద్దతు చూసే టీఆర్ఎస్ అడ్డుకునేందుకు




యత్నిస్తోందన్నారు. పార్లమెంట్ సమావేశాలు ముగుస్తుంటే 11న ధర్నా చేస్తామని ప్రకటించడం హస్యాస్పదం అన్నారు. పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలనను సాగిస్తున్నాయని అన్నారు. బుధవారం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి కేంద్రం ధరల పెరుగుదలకు కారణమైతే, వడ్ల కొనమంటూ రాష్ట్రప్రభుత్వం రైతులను అయోమయానికి గురి చేస్తుందన్నారు. వరి ధాన్యం కొనేంత వరకూ కాంగ్రెస్ అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. అలాగే వరిధాన్యం కొనుగోలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయం చేస్తున్నాయని మండిపడ్డారు. ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ మధ్యలో రైతులను నిండముంచుతున్నాయని షబ్బీర్‌అలీ అన్నారు. 2021 లో బాయిల్డ్‌రైస్ ఇవ్వమని ఒప్పందంపై సీఎం కేసీఆర్ పెట్టిన సంతకం రైతుల పాలిట మరణశాసనంగా మారిందని అన్నారు. రాష్ట్రంలో 40లక్షలలో రైతులు వరి పంటను పండించారని 80లక్షల క్వింటాళ్లలో పంటపండితే 30లక్షల క్వింటాళ్ల బియ్యం స్థానికంగా అవసరం ఉండగా, 50లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు కోసం రూ.10వేల కోట్ల ఖర్చు అవుతాయన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యా న్ని ఎఫ్‌సీఐకి తిరిగి ఇవ్వటం ద్వారా రాష్ట్రానికి రూ.12వేల కోట్లు వస్తాయని తెలిపారు. కేసీఆర్ కుటుంబానికి రైస్ మిల్లర్లకు సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు దళారుల దగాకు గురవుతున్నారని, కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్న దళారులు, మిల్లర్లపై పీడీయాక్ట్, క్రిమినల్ కేసులు నమోదు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

## భారత విద్యుత్తు సంస్థలపై చైనా గూఢచర్యం

**మొదటిపేజీ తరువాయి..**

గూఢచర్యం జరిగిందని చెప్పింది. దీనికి సంబంధించిన ఓ మ్యాపును కూడా విడుదల చేసింది. దీనిలో ఏడు ప్రదేశాలను మార్క్ చేసింది. ఈ గూఢచర్యం కోసం ఉపయోగించిన షాడోప్యాడ్ అనే టూల్‌ను చైనా రాజ్య భద్రత మంత్రిత్వ శాఖ కాంట్రాక్టర్ల నుంచి వచ్చినట్లు తెలుస్తోందని పేర్కొంది. ఈ టూల్‌కు చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి సన్నిహిత అనుబంధం ఉన్నట్లు పేర్కొంది. 2021 ఫిబ్రవరిలో సరిహద్దుల నుంచి భారత్, చైనా దళాల ఉపసంహరణ ప్రారంభమైన తర్వాత ఈ గూఢచర్య కార్యకలాపాలు మొదలవడం గమనార్హం. భవిష్యత్తు కార్యకలాపాల కోసం భారత దేశ విద్యుత్తు మౌలిక సదుపాయాల సమాచారాన్ని ఈ విధంగా దొడ్డి దారిలో సేకరిస్తున్నట్లు రికా÷–డ్గ÷డ్ ఫ్యూచర్ అనుమానం వ్యక్తం చేసింది. అయితే ఏదైనా బ్లాక్‌అవుట్ సంఘటన జరిగిందాలేదా అనే విషయాన్ని వెల్లడించలేదు. 2021 ఫిబ్రవరిలో వేరొక చైనీస్ గ్రూప్ ఇదే విధంగా దాడి చేసినట్లు బయటపడింది. తాజాగా 2021 ఆగస్టు 27 నుంచి 2022 మార్చి 15 వరకు సైబర్ గూఢచర్యం జరిగినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ఓ మల్టీనేషనల్ లాజిస్టిక్స్ కంపెనీకి చెందిన భారతీయ అనుబంధ కంపెనీపైనా, నేషనల్ ఎమ్జ్గ÷న్సీ రెస్పాన్స్ సిస్టమ్‌పైనా సైబర్ దాడి జరిగినట్లు సమాచారం. 2020 అక్టోబరులో ముంబైలో విద్యుత్తు సరఫరాకు తీవ్ర విఘాతం కలిగింది. దీనికి కారణం మాల్‌వేర్ దాడి అయి ఉండవచ్చునని మహారాష్ట్ర సైబర్ డిపార్ట్‌మెంట్ అనుమానం వ్యక్తం చేసింది. పద్ఘాలోని స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్‌లో మాల్‌వేర్‌ను అక్రమంగా ప్రవేశపెట్టడం వల్ల ఈ దారుణం జరిగిందని తెలిపింది. గూఢచర్య కార్యకలాపాల కోసం ఇంటర్నెట్ ప్రోటోకాల్ కెమెరాలు, ఇంటర్నెట్ ఆపరేటెడ్ డిజిటల్ వీడియో రికార్డింగ్ డివైస్‌లను సురక్షితం కాని రీతిలో చైనా సంస్థలు ఉపయోగించే అవకాశం ఉందని ఫ్యూచర్ తెలిపింది.

### గవర్నర్ వ్యవస్థను అవమానించిన

## తెలంగాణ ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి..**

ా అనగల్గుతున్నారని ప్రశ్నించారు. అన్ని పార్టీల నేతలను కలిశాను. ఇంకా చెప్పాలంటే బీజేపీ నేతలను ఒకట్రెండుసార్లు మాత్రమే కలిశానన్నారు. ఏదన్నా ఉంటే నేరుగా అడగండి, నేను సమాధానం చెబుతాను. అలాగే సీఎస్, డీజీపీ, ఇతర అధికారులను వచ్చి వివరణ ఇవ్వమనండి'అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గణతంత్ర వేడుకలకు, ఉగాది వేడుకలకు ఎందుకు రాలేదు..ఇదేనా మర్యాద? సీఎం సహా అందరినీ ఆహ్వానించానని గవర్నర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ మంచి పనుల్ని తాను అభినందించానని, పలు సూచనలు చేశానని చెప్పారు. గురువారం తెలంగాణ గవర్నర్ ఢిల్లీ పర్యటన రెండో రోజు కొనసాగింది. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయిన గవర్నర్ తమిళిసై సౌందరరాజన్..గురువారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిశారు. తెలంగాణలో ప్రస్తుత నెలకొని ఉన్న పరిస్థితులను అమిత్‌షాకు వివరించారు. ఇందుకు సంబంధించి ఓ రిపోర్టును కూడా హోంమంత్రికి అందజేసినట్టు తెలుస్తోంది. అ సందర్భంగా ఆమె కామెంట్స్ రాజకీయాల్లో సంచలనంగా మారాయి. కేంద్ర మంత్రి అమిత్ షాతో గవర్నర్ తమిళి సై సమావేశం సుదీర్ఘంగా సాగింది. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ, పుదుచ్చేరి గురించి ఆయనతో చాలా అంశాలపై చర్చించాను.. ముఖ్యంగా తెలంగాణ పరిస్థితులను వివరించినట్లు గవర్నర్ తమిళి సై తెలిపారు. ఎప్పుడూ నిర్మాణాత్మకంగా ఆలోచిస్తాను. తెలంగాణ ప్రజల కోసమే పని చేస్తాను. నేను ఏది మాట్లాడినా ప్రజల కోసమే అన్నారు. ప్రజలకు మేలు జరిగేలా హోం మంత్రితో చర్చించామ న్నారు. ఎవరి సహకారం అందక పోయినా ముందుకు వెళ్తానని ఆమె తెలిపారు. తనకు ప్రభుత్వం సహకరించకపోయినా మేడారంరోడ్డు మార్గంలోనే వెళ్లానని చెప్పారు. భద్రాచలం కూడా అలాగే వెళతానని అన్నారు. తెలంగాణ పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలిసిందే. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలిసిందేనన్నారు. గవర్నర్ ను ఎందుకు అవమానిస్తున్నారో తెలంగాణ వాసులే తెలుసుకోవాలన్నారు. మేడారం వెళితే అధికారులు ఎందుకు రాలేదని గవర్నర్ ప్రశ్నించారు. తెలంగాణ గవర్నర్ పర్యటించాలంటే రోడ్డు మార్గమే దిక్కని అన్నారు. శ్రీరామనవమి ఉత్సవాలకు భద్రాచలం వెళతానని చెప్పారు. యాదాద్రికి వెళితే ఒక్క అధికారి రాలేదన్నారు. తెలంగాణ ప్రజలకు మేలు జరిగేలా హోంమంత్రితో చర్చించానని అన్నారు. అయితే అమిత్ షాతో ఏం చర్చించానో బయటకు చెప్పలేనని అన్నారు. తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసమే ఎప్పుడూ ఆలోచిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో ఏం జరుగుతుందో అందరికీ తెలుసని, తనకి ఎవరి నుంచి సహకారం అందినా, అందకపోయినా పాజిటివ్‌గా ముందుకెళ్తానని తెలిపారు. మేడారం వెళ్లినప్పుడు ప్రోటోకాల్ పాటించలేదని నేను చెప్పలేదని, సీతక్క చెప్పారన్నారు. యాదాద్రిలో తనకు మర్యాద ఇవ్వలేదని మీడియా రాసిందే కానీ తాను అనలేదన్నారు. అసలు వాళ్ల అభ్యంతరాలు తనకు చెబితే తాను సమాధానం చెబుతానని, ఇలాంటి ఘటనలు సమంజసం కాదని అన్నారు. ఉగాది ఉత్సవాలకు తాను పిలిస్తే ప్రభుత్వం నుంచి ఎవరూ రాలేదని, ఇదేం మర్యాదని గవర్నర్ ప్రశ్నించారు. రెండేళ్లలో బీజేపీ నాయకుల్ని కేవలం ఒకటి రెండు సార్లే మాత్రమే కలిశానని ఆమె చెప్పుకొచ్చారు.

## తిమ్మాపూర్ ప్లాంట్‌లో కోకాకోలా ఎట్టుబడులు

### 600 కోట్ల పెట్టుబడులు పెటేందుకు ముందుకు

### ప్రభుత్వంతో ఒప్పందం సందర్భంగా మంత్రి కేటీఆర్ వెల్లడి



సిద్దిపేట,ఏప్రిల్7: కోకాకోలా సంస్థ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదని, 25 ఏండ్లుగా మంచి సేవలందిస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా తిమ్మాపూర్‌లో రూ. 600 కోట్ల పెట్టుబడులు పెట్టడం సంతోషంగా ఉందని కేటీఆర్ తెలిపారు. నూతన పరిశ్రమ కోసం ఇక్కడ 48.53 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. మంత్రి కేటీఆర్ సమక్షంలో హిందుస్థాన్ కోకాకోలా బేవరేజస్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం గురువారం నాలుగు ఒప్పందాలను కుదుర్చుకుంది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. తిమ్మాపూర్‌లో ఏర్పాటు చేయబోయే కొత్త పరిశ్రమ ద్వారా 10 వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. కోకాకోలా కంపెనీ భవిష్యత్‌లో మరో రూ. 400 కోట్ల పెట్టుబడులు పెట్టనుందని తెలిపారు. కంపెనీ మహిళలకు 50 శాతానికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. స్థానికంగా దొరికే వనరులు వాడుకోవాలని కంపెనీకి సూచిస్తున్నాం. ప్రస్తుతం ప్లాస్టిక్ వ్యర్థాలు సమస్యగా మారాయన్నారు. పర్యావరణహితమైన వాటిని వినియోగించాలని సంస్థను కోరుతున్నామని చెప్పారు. ప్యాకేజింగ్ రంగంలోనూ హైదరాబాద్‌లో విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి కంపెనీలకు తెలంగాణ కేంద్రం అవుతోందని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఐటి కంపెనీల్లో డ్రగ్స్ ప్రకంపనలు

### 13 మంది ఉద్యోగులపై వేటేసిన పలు కంపెనీలు
### మరో 50మందికి నోటీసులు అందచేత
### పోలీసుల జాబితాలో పేర్లు ఉండడంతో చర్యలు

హైదరాబాద్,ఏప్రిల్7: హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన డ్రగ్స్ కేసులో..వాటిని తీసుకున్న ఐటీ ఉద్యోగులపై వేటు పడింది. 13 మంది ఉద్యోగులను ఐటీ కంపెనీలు తొలగించాయి. మరో 50 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు నోటీసులు అందజేశాయి. పోలీసులకు పట్టుబడ్డ డ్రగ్స్ పెడ్లర్ల వద్ద సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల చిట్టా లభ్యమైంది. సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్‌కు పెడ్లర్లు డ్రగ్స్, గంజాయి అమ్మినట్లు పోలీసుల విచారణలో తేలింది. అమెజాన్, ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్, మహేంద్ర, క్యూసాఫ్ట్ కంపెనీలకు చెందిన ఉద్యోగులను పోలీసులు పట్టుకున్నారు. ప్రేమ్‌కుమార్, టోనీ, లక్ష్మీపతిల నుంచి డ్రగ్స్, గంజాయిని కొనుగోలు చేశారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల పార్టీలపై పోలీసులు నిఘా పెట్టారు. ఇలా జాబితాలో పేర్లు ఉండడంతో డ్రగ్స్ తీసుకున్న ఐటీ ఉద్యోగులపై వేటు పడింది. డ్రగ్ తీసుకున్నట్లు తేలిన 13 మంది ఉద్యోగులను ఐటీ కంపెనీలు తొలగించాయి. సాఫ్ట్‌వేర్లకు డ్రగ్స్ అమ్మినట్టు తేలడంతో పోలీసులు కంపెనీలకు లేఖలు రాశాయి . వీకెండ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు డ్రగ్స్ పార్టీలకు వెళుతున్నారని..పోలీసులు పక్కా నిఘాతో వీరిని పట్టుకున్నారని తెలుస్తోంది.హైదరాబాద్ డ్రగ్ కేసులు, పబ్ లింక్‌ల్లో దారులన్నీ వైజాగ్ వైపే కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో అరకు లోయలో హైదరాబాద్ నార్కోటిక్ వింగ్ సోదాలు చేపట్టింది. నిన్న సురేష్, నరేష్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు ఏపీ పోలీసులు. హైదరాబాద్‌లో బీటెక్ కుర్రాడి చావుకు కారణమైన లక్ష్మీపతి గ్యాంగ్‌తోనూ వీరికి లింక్‌లున్నాయి. నరేష్‌కు తెలుగు రాష్ట్రాల్లో అనేక లింక్‌లు ఉన్నాయి. అరకు నుంచి హైదరాబాద్‌కు హాష్ ఆయిల్ సప్లై అవుతుంది. గంజాయి నుంచి తయారౌవుతున్న హాష్ ఆయిల్‌కు యూత్‌లో భారీ డిమాండ్ ఉంది. హాష్ ఆయిల్ ట్రాన్స్‌పోర్ట్ చాలా సులభంగా చేయచ్చున్నది ఆ వ్యాపారంలో ఆరితేరిన వారి అనుభవం చెప్తోంది. హాష్ ఆయిల్ కోసం రెండు రాష్ట్రాల్లోవేలల్లో కస్టమర్లు ఉన్నట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. కేజీ హాష్ ఆయిల్ 5 లక్షలు రూపాయలు. సిగరెట్‌లకు హాష్ ఆయిల్ రాసుకుని మత్తులోకి జారుతోంది యువత. డ్రగ్స్ చైన్ గుట్టు మొత్తం రట్టు చేసే పనిలో ఉన్నారు పోలీసులు. మరోవైపు పుడింగ్ పబ్ కేసులో పరారీలో ఉన్న కిరణ్ రాజ్, అర్జున్‌పై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. నిందితులు విదేశాలకు పారిపోకుండా బంజారాహిల్స్ లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే అనిల్, అభిషేక్‌ను అరెస్ట్ చేశారు. పుడింగ్ పబ్ నుంచి ఇద్దరు పోలీస్ అధికారులకు వాటాలు వెళ్తున్నట్లు ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు. పబ్‌లో రోజూ డ్రగ్స్ సరఫరా అయినట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. అభిషేక్, అనిల్ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి కస్టమర్లకు సమాచారం ఇచ్చినట్లు గుర్తించారు. డ్రగ్స్ ఎక్కడి నుంచి తెస్తున్నారనే దానిపై ఆరా తీస్తున్నారు.

## ప్రభుత్వం పరిస్కరించాల్సిన సమస్యలు అనేకం

**అవన్నీ కోర్టు గడప తొక్కుతున్నాయి**
**భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణ**

న్యూఢిల్లీ,ఏప్రిల్7: ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలతో సుప్రీంకోర్టుపై మరింత భారం పడుతోందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణ అన్నారు. రాజకీయంగా సున్నితమైన అంశాలు కూడా కోర్టు తలుపు



తడుతున్నాయని అన్నారు. ఇలా అన్ని సమస్యలు కోర్టు దృష్టికే వస్తే ప్రజలు ఎన్నికున్న ప్రజాప్రతినిధులు ఎందుకని.. లోక్‌సభ, రాజ్యసభ్య అర్థమేంటని జస్టిస్ ఎన్‌వీ రమణ అన్నారు. అక్రమ వలసదారులందరినీ ఏడాదిలోగా గుర్తించి, నిర్బంధించి, బహిష్కరించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థనతో అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్‌కి సీజేఐ ఈ ప్రశ్నను వేశారు. రోహింగ్యాలకు వ్యతిరేకంగా అప్పట్లో ఉపాధ్యాయ్ వేసిన పిటిషన్‌కు కౌంటర్‌గా సెప్టెంబర్ 2017లో ఇద్దరు రోహింగ్యాలు సుప్రీంను ఆశ్రయించారు. ఆ తర్వాత ఈ అంశంపై వరుస పిటిషన్లు సుప్రీం తలుపు తడుతూనే ఉన్నాయి. ఒకానొక పిటిషన్‌లో 'ఐదు కోట్ల మంది అక్రమ వలసదారులు మా జీవనోపాధి హక్కును హరిస్తున్నారు' అని దీనిపై అత్యవసర విచారణ చేపట్టాలని సుప్రీం ధర్మాసనాన్ని ఉపాధ్యాయ్ కోరారు. ఇక తాజా పిటిషన్‌పై గురువారం సీజేఐ స్పందిస్తూ 'ప్రతిరోజూ నేను మీ (ఉపాధ్యాయ్) కేసును మాత్రమే వినాలా? పార్లమెంటు సభ్యుల సమస్య, నామినేషన్ సమస్య, ఎన్నికల సంస్కరణలు, వీటితో పాటు అనేక సమస్యలు సుప్రీం విచారణకు వస్తున్నాయి. వాస్తవానికి ఇవన్నీ ప్రభుత్వం పరిష్కరించాలి. కానీ సున్నితమై రాజకీయ సమస్యలు కూడా కోర్టులో దాఖలు అవుతున్నాయని అన్నారు. ఇలాంటివన్నీ ప్రభుత్వాలు పరిస్కరిస్తేనే మంచిదని అభిప్రాయపడ్డారు.

## రాష్ట్ర ప్రభుత్వంచే దళిత యువరత్న అవార్డును అందుకున్న పాలమాకుల జితేందర్




**జనగామ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** సమాజంలో సామాజిక సేవ, పత్రికా రంగంలో పలు విభాగాలలో పని చేసి జనగామలో సీనియర్ పాత్రికేయునిగా కొనసాగుతున్న, తెలంగాణా రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం జనగామ శాఖ జిల్లా ఉపాధ్యక్షుడు పాలమాకుల జితేందర్ హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో దళిత యువ రత్న అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి ఉత్సవాల తెలంగాణా రాష్ట్ర కమిటీ వర్కింగ్ చైర్మన్లు రావుల విజయ్ కుమార్, నాగారం బాబు (చిన్న బాబు) మాట్లాడుతూ%ా%. సమాజ సేవలో దళితుల సమస్యలపై ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతి నిధులకు తెలియజేస్తూ సమస్యల పరిస్కారం కోసం కృషి చేస్తున్న వారిని గుర్తించి ప్రోత్సహకరంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం దళిత యువ రత్న అవార్డులను అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా దళిత యువ రత్న అవార్డు గ్రహీత పాలమాకుల జితేందర్ మాట్లాడుతూ దళిత యువ రత్న అవార్డు రావడం పట్ల సంతోషంతో పాటు సమాజ సేవ చేయాలనే బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ అవార్డును అందించడానికి ప్రముఖ అంబేడ్కర్ వాది డాక్టర్ జె.బి. రాజు, తెలంగాణా రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రేమ్ కుమార్, సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ సిహెచ్. అవిలయ్య, ఉత్సవాల అవార్డు ఎంపిక కమిటీకి నా పేరును పంపించినందుకు వారికి కృత్ఞతలు తెలిపారు.



బచ్చన్నపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఆల్ ఇండియా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గోవా లో నిర్వహించిన రన్నింగ్ పోటీలలో బంగారు పథకం సాధించిన ఆర్. కార్తీక్ ని అభినందించిన బచ్చన్నపేట ఎస్.ఐ 2 సృజన కుమార్.

## ఏసి బ్రీజర్‌ను గ్రామ పంచాయతీకి అందజేసిన ఎంపిటిసి గుగ్గిళ్ల నర్సయ్య




**జనగామ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం నేలపోగుల గ్రామ ఎం.పి.టి.సి. గుగిల్ల నర్సయ్య ఏసి బ్రీజర్ స్వంత ఖర్చులతో కోని గ్రామ పంచాయతీకి అందజేశారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ఎంపిటిసి గుగిల్ల నర్సయ్య కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూసర గణపతి, ఉప సర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, గుగ్గిళ్ళ కొమురయ్య, వార్డు సభ్యులు ఆకుల కరుణ, వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ల యాక లక్ష్మి, అబ్బ సాయిలు, గౌరగల్ల లక్ష్మయ్య, మైల సాయిలు, గుగిల్ల రామచంద్రయ్య, గుగిల్ల సుధాకర్, సోమయ్య, కందగట్ల భాస్కర్, గైని భిక్షగౌడ్, జనగామ భిక్షపతి, అకుల సత్తయ్య, కందగట్ల సుదర్శన్, చాడ శ్రీదర్ రెడ్డి, మెంతన ప్రభాకర్, గుగిల్ల స్వామి, అంబాల సతీష్, జోగు రాజు, వడ్లకొండ పెంటయ్య, నకిర్త యాదగిరి, నోముల ఉప్పలయ్య, అంబగోని ప్రదీప్, ప్రవీణ్, తేరల శ్రీకాంత్, జనగామ నరసింహ, బోడ ఆనిల్, చీటురు మల్లయ్య, రవి గైని అబ్బయ్య, బండి సోమయ్య, దుసరి కృష్ణ, ఎల్లయ్య, సాగర్, విజయ్, సోమన్న పాల్గొన్నారు.

## జవహర్ విద్యార్థులకు అగ్నిమాపక సిబ్బంది చే అవగాహన సదస్సు

**జగిత్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని జవహర్ విద్యా మందిర్ లో అగ్నిమాపక అధికారి కొమురయ్య గారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొమురయ్య గారు మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రజల యొక్క ప్రాణాలను, ఆస్తులను కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నారని, ఎవరు కూడా అగ్నితో నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, అగ్ని ప్రమాదాలకు కారకులు కాకుండా ఉండాలని సూచించారు. అలాగే విద్యార్థులకు ఫైర్ సర్వీస్ కు సంబంధించినటువంటి 101, 102, 103, 112, 911 నెంబర్ల గురించి అవగాహన కల్పించారు. తదనంతరం విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈనెల 14వ తేదీ నుండి అగ్నిమాపక భద్రత వారోత్సవాలు ప్రారంభం అవుతున్నాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బోయినపల్లి జగన్మోహన్ రావు, సీనియర్ ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గాయత్రి, శ్రీనివాస్, పవన్, మనోజ్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యుత్ సౌధ, సివిల్ సప్లై ఆఫీసుల ముట్టడి



**హైదరాబాద్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని రైతులు పండించిన యాసంగి ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలి అని విద్యుత్ సౌదా, సివిల్ సప్లై అఫిస్ ల ముట్టడి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ఐ మ్యాక్స్ సర్కిల్ దగ్గర ఇందిరమ్మ విగ్రహం నుండి బయల్దేరిన మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మరియు రాష్ట్ర ముఖ్య నాయకులు.

## విచ్చల విడిగా మట్టి తరలింపు



**హుస్నాబాద్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** హుస్నాబాద్ మండలం బంజెరుపల్లి గ్రామంలో విచ్చల విడిగా మట్టి తరలించిన ఘటన స్థానికంగా చోటు చేసుకుంది. ఈ మట్టిని బంజేరుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గుంటూర్ పల్లి సమీపంలోని చెరువు నుండి స్థానికంగా ఉన్న చర్చి లోకి యదేచ్ఛగా తరలిస్తున్నారు. అనుమతులు లేని ఈ అక్రమ మట్టి దందా పై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ఈ మట్టి తరలింపు స్థానిక ప్రజా ప్రతినిధి గ్రామ సర్పంచ్ ఆధీనంలో కొనసాగటం చర్చకు తావు తీస్తుంది. గ్రామ ప్రజా ప్రతినిధి గా ఉంటు ఇలాంటి అక్రమ మట్టి రవాణా కు వత్తాసు పలకడం పట్ల గ్రామస్థులు సర్పంచ్ పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. చర్చి ఫాదర్ కి సర్పంచికి సంబంధం ఏంటని గ్రామస్థులు గుసగుసలు ఆడుతున్నారు. ఇదే కాకుండా గ్రామంలో ఉన్న రైతులకి వారి వ్యవసాయ భూములకు మట్టి రవాణా చేస్తూ వారి నుండి ట్రిప్ కి 400 నుండి 600 వరకు వసూలు చేస్తున్నట్టు గ్రామస్థులు చర్చి%శీ%చుకుంటున్నరు. గ్రామ పంచాయతీలో పాలక వర్గం అనుమతితో ప్రభుత్వ నిబంధనల ప్రకారం తరలించాల్సిన మట్టిని తన ఇష్టానుసారంగా వ్యవహరించి సొంత నిర్ణయాలతో వ్యవహరించడం సరికాదని ప్రజలు దుయ్యపట్టారు. దీనిపై అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు.

## రామాలయంలో నవరాత్రి పూజలు



ధర్మపురి ఏప్రిల్ 07 (ప్రజామంటలు): ధర్మపురి క్షేత్రంలో నదీ తీరాన వెలసిన అత్యంత ప్రాచీన శ్రీరామాలయంలో చైత్ర శుద్ధ పాడ్యమి ఉగాది మొదలుకుని, శ్రీరా మనవమి వరకు తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్న రామ నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్వాభి ముఖులైయున్న సీతారామ ఏకశిలా విగ్రహం, ప్రభపై దశావతారాలు కలిగి, ఛత్రధారిగా భరతుడు, వింజామర వీస్తూ శతృజ్ఞుడు, అనంత పద్మనాభ స్వామి, వేంకటేశ్వర శివ పంచాయ తనాలతో శోభిల్లుతున్న ప్రాచీన దేవాలయంలో సాంప్రాదాయ వేదోక్త రీతిలో గురువారం ఉదయాత్పూర్వం ఆలయ సంప్రోక్షణ గావించారు. ఆలయ వంశపారం పర్య అర్చకులు తాడూరి బాలకిష్టయ్య, బాలచందర్ శర్మ, బలరాం శర్మ, రఘునాథశర్మ, వామన శర్మ ఆధ్వర్యంలో వేదవిదులు కొరిడె విశ్వనాథ శర్మ, మధు శంకరశర్మ అభిషేకాలు, పంచోపనిషత్ యుక్త షోడశో పచార పూజలు నిర్వహించారు. భక్తులకు దైవాశీస్సులందించి, తీర్థ ప్రసాద వితరణ గావించారు.

## ఉపాధ్యాయుల ఇంగ్లీష్ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన మండల విద్యాధికారి



మెట్ పల్లి ఏప్రిల్ 07 (ప్రజామంటలు): మెట్ పల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మూడో స్పెషల్ ఉపాధ్యాయుల ఇంగ్లీష్ శిక్షణా కార్యక్రమం మెట్ పల్లి మండల విద్యాధికారి గంగాధర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరును పరిశీలించి అలాగే శిక్షణ నిర్వహణ జరుగుతున్న తీరును పరిశీలించి తగు సూచనలు చేశారు. నిత్యజీవితంలో ఇంగ్లీష్ అనేది తప్పనిసరి అయిన సందర్భంలో శిక్షణ లో ఇచ్చిన అంశాల ఆధారంగా దానిని నేర్చుకుని పాఠశాలలో అమలు చేసి పిల్లలను ఆంగ్లంలో మాట్లాడేలా చదివేలా తగు అభ్యసన వాతావరణాన్ని ఏర్పరిచి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ అనిల్, కీ రిసోర్స్ పర్సన్ వేముల హరినాథ్, డి ఆర్ పి లు, ఆడెపు గంగాధర్ శ్రీను నవీన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ల సాధనకై, జన గణనలో కుల గణన కోసమై జాతీయ పార్టీలతో చర్చలు



**కరీంనగర్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశ పెట్టడానికి, జనగణనలో కుల గణన చేపట్టడానికి పార్లమెంట్లో గొంతు విప్పాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఢిల్లీలోని అన్ని జాతీయ పార్టీల మద్దతు కోరడం జరుగింది. ఢిల్లీలో పార్లమెంట్ నార్త్ ఎవెన్యూలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఇంచార్జ్, లోకసభ సభ్యురాలు ప్రతిమ మండల్ తో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు దాసు సురేష్, బీసీ.సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ జక్కని సంజయ్ కుమార్ నేతృత్వంలో చర్చలు జరపడం జరిగింది. ఈ సందర్భంగా యంపి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించి కుల గణన మరియు బీసీల సమస్యల పరిష్కారం కోసం పార్టీలో అంతర్గతంగా చర్చిస్తామని అధినేత్రి మమత బెనర్జీ గారి దృష్టికి తీసుకువెళ్ళి మద్దతు తెలుపెందుకు, దేశ వ్యాప్త ఉద్యమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు బొంగొని శ్రావణ్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి వరాల అనిల్, బీసీ యువజన సంఘం మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శివ కుమార్, బీసీ విద్యార్థి సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఇటికాల రాజశేఖర్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు గుడాల మహేష్ గౌడ్, నాయకులు గుర్రం సాయి రామ్ పాల్గొన్నారు.



చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన శనిగరపు వెంకటేష్ భారత ఆర్మీ సైనిక దళంలో పనిచేసి రిటైర్మెంట్ అయి స్వగ్రామానికి తిరిగివచ్చిన సందర్భంగా సన్మానించిన చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం

## జనగామ ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్‌లో స్వయంపాలన దినోత్సవం



**జనగామ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ లో గురువారం నాడు స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... స్వయం పరిపాలన వల్ల విద్యార్థులకు మనో ధైర్యం సిద్ధిస్తుందని అన్నారు. ఈనాటి బాలలే బావి భారత పౌరులలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు లక్ష్మీ నర్సమ్మ, టీచర్స్ బి. జయశీల, బక్క సుమలత, కె. లక్ష్మీ, టి. వాణీ, నరేష్ , సుమన్, రాజేశ్వరి పాల్గొన్నారు. అనంతరం ఉపాద్యాయ బృందం, విద్యార్థులకు కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్ బహుమతులు అందజేశారు.



జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిపిఆర్ఓ శ్రీనివాసరావు ను మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ డైరీని అందజేసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్. పాల్గొన్న జర్నలిస్టులు కృష్ణమూర్తి, సిద్దయ్య, రవి.

## సామాన్యుడి నడ్డి విరుస్తున్న కరెంటు చార్జీలు..

### పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి.



**మల్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** విద్యుత్ ధరలను పెంచిన రాష్ట్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తోందని చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో మల్యాల ఎక్స్ రోడ్ ప్రధాన రహదారి పై గురువారం రాస్తారోకో ధర్నా నిర్వహించారు. మోడీ, కేసీఆర్ ల దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.... రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని, పేదలు గ్రామాల్లో విద్యుత్ చార్జీలు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలతో ప్రజలపై 5,600 కోట్ల భారం పడుతుందని కరోనా కష్టాల నుండి పూర్తిగా బయట పడక ముందే విద్యుత్ చార్జీల భారం గుదిబండగా మారిందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీల పెంపును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు పై టిఆర్ఎస్ ప్రభుత్వం ధర్నాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆదిరెడ్డి, మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, యూత్ అధ్యక్షులు లక్ష్మణాచారి, ఎన్యూఎస్ఐ మండల అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, మాజీ సర్పంచులు బత్తిని శ్రీనివాస్, వెల్మ లక్ష్మారెడ్డి, నాయకులు కోటి శ్రీకాంత్, జీవన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, రామాంజనేయులు, కిషన్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ ఎస్.కె.ఎన్.ఆర్. డిగ్రీ కాలేజీ గ్రౌండ్ లో వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలించి, పనుల్లో నిర్లక్ష్యం పై అధికారులతో మాట్లాడి త్వరితగతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ ఉద్యోగ నియామక శిక్షణ అభ్యర్థులతో కలిసి ముచ్చటించగా వారు దాదాపు 200 మందికి అంబలి, రాగి మాల్ట్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కి విన్నవించగా స్పందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ 60 రోజులకు సరిపడా 1 లక్ష 20వేల రూపాయల విలువగల అంబలి, రాగి మాల్ట్ అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తక్షణమే స్పందించి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కి అభ్యర్థులు చప్పట్లతో సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు.



కరీంనగర్ రామాలయ దేవస్థానం టీటీడీ కళ్యాణ మండపం వద్ద వీర హనుమాన్ విజయయాత్ర కు ముఖ్య అతిథిగా మేయర్ సునిల్ రావు ను హాజరు కావాలని కరీంనగర్ క్యాంపు కార్యాలయముకు వెళ్ళి ఆహ్వానం పలికిన విశ్వహిందు పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు

# రాజకీయ నాయకుల వ్యక్తిగత పూజే దేశభక్తా ?

దేశభక్తి అంటే దేశం గతంలో ఎన్నడూ ఎదుర్కొనని సమస్యలను ఎదుర్కోవడమా అన్న సందేహం కలుగుతోంది. ప్రత్యర్థి పార్టీలది కుటుంబ భక్తి అని ఎద్దేవా చేసే ముందు దేశభక్తి కలిగిన పాలకులు దేశం కోసం ఏంచేస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. వారసత్వ పార్టీలు ప్రజాస్వామ్యానికి అతి పెద్ద శత్రువులని, ప్రజలు కూడా క్రమంగా దీనిని గ్రహిస్తు న్నారని మోడీ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భం గా చేసిన ప్రసంగం మంచిదే అయినా.. ప్రజలకు ఏంచేస్తే మంచిదో కూడా చెబితే బాగుండేది. వారసత్వ పార్టీలు కుటుంబ పాలనకే అంకితం. రాజ్యాంగ విలువలంటే వాటికి లెక్కే లేదు. ఈ పార్టీలు వేర్వేరు రాష్ట్రాల్లో ఉన్నప్పటికీ తమ తమ అవినీతి, దుష్కృత్యాలను కప్పిపుచ్చుకుంటుంటాయి.

దేశభక్తికి నిర్వచనం ఏమిటి.. దేశభక్తి అంటే ప్రజలను పీల్చి పిప్పి చేయడమా...అన్నది తేలాల్సి ఉంది. ప్రజలంతా ఇప్పుడు ప్రధాని మాట్లాడుతున్న దేశభక్తిపై చర్చించాలి. దేశం కోసం ఇక్కడి ప్రజలు ప్రాణాలు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారు. కానీ అందుకు బిజెపి సిద్ధంగా ఉందా లేదా తేల్చుకోవాలి. దేశభక్తితో పాలన చేయాలి కానీ ప్రజలను తిండికి లేకుండా, పనికి లేకుండా, ఆదాయం లేకుండా చేసి పన్నులతో, వడ్డింపుల తో చంపడం ఏ దేశభక్తో చెప్పాలి. దేశభక్తికి బీజేపీ ప్రతీక అని ప్రధాని మోదీ పేర్కొన్న తీరు చూస్తుంటే మిగతా వారికి దేశభక్తి లేదన్న అహంకారపూరిత తీరు కనిపిస్తోంది.

పైగా వాటి ఏలుబడిలో స్థానిక సంస్థల నుంచి పార్లమెంటు వరకు కొన్ని కుటుంబాలే ఆధిపత్యం చలాయిస్తాయి. నైపుణ్యం కలిగిన యువతను రాజకీయాల్లోకి రానివ్వడంలేదు. ఆయా పార్టీల అన్యాయాలు, దురాగతాలపై బీజేపీ కార్యకర్తలు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతున్నరని అంటూ మోడీ ప్రకటించారు. నిజానికి వారసత్వ రాజకీయాలను ప్రజలు కూడా స్వాగతించడం లేదు. అయితే బిజెపికి పట్టం కట్టిన ప్రజలకు ఇచ్చే సందేశం ఇదేనా అన్నది ఆలోచన చేయాలి. వరుసగా రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన మోడీ నోట్ల రద్దుతో తొలిసారిగా మోదారు. తరవాత జిఎస్టీతో దెబ్బ వేశారు.ఆ తరవాత పెట్రో ధరలతో వాతలు పెడుతున్నారు. ఇలా ప్రజలకు వాతలు పెట్టే బదులు ఖర్చులు తగ్గించడం,అనుత్పాదక పథకాలను ఎత్తేయడం గురించి ఎందుకు ఆలోచించడం లేదో చెప్పాలి. బిజెపి అధికారంలోకి వచ్చాక ఏ రంగమయినా బాగుడిందా అంటే ఏదీ లేదనే చెప్పాలి. కేవలం పారిశ్రామిక వేత్తలను ఆదుకోవడం..వారు ఆస్తులు పెంచుకునేలా చేయడం తప్ప సామాన్యులు బాగుపడలేదు. ఆదానీ, అంబానీ లాంటి వారి ఆదాయాలు భారీగా పెరిగాయి. ప్రభుత్వరంగ సంస్థలను వారికి అప్పనంగా కట్టబెడు తున్నారు. బ్యాంకులకు రుణాలు ఎగవేసిన వారు సుఖపడ్డారు. బీజేపీ నేతలు ప్రతీది దేశం కోసం.. ధర్మం కోసం అంటూ ఇంకా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే మంచిది కాదు.

పెట్రోధరల పేరిట చేస్తున్న దోపిడీని సైతం దేశం కోసం.. దేశభక్తికోసమని నమ్మించే చర్యలను మోడీ మానుకుంటే మంచిది. ఇటీవల వరుసగా పెరుగు తున్న పెట్రోల్ ధరలపై పార్లమెంటులో ఎందుకు చర్చించలేదో చెప్పాలి. అంతర్జాతీయం గా చవక ధరలకు పెట్రో ఉత్పత్తులను కొని అధిక ధరలకు దేశ ప్రజలకు అమ్మే క్రమంలో వేస్తున్న సుంకాలను ఏమనుకోవాలి. ప్రభుత్వం అంటే ప్రజలకు మంచిపాలన అందించడం తప్ప దళారి వ్యవహారాలు కాదని గుర్తించాలి. అటుకేంద్రం,ఇటు రాష్ట్రాలు ఇష్టం వచ్చినట్లుగా వేస్తున్న పన్నులతో సామాన్యులు ఎలా బతుకీ దుస్తున్నారో ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఏనాడైనా పరిశీలించిందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. పన్నుల పేరుతో బహిరంగంగా చేస్తున్న దోపిడీని ఎందుకు పట్టించుకోవడం లేదు. ఒకవైపు భారీగా పెట్రో ధరలను పెంచుతున్న కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు తగ్గించా లన్న వితండ



వాదాన్ని తీసుకొచ్చింది.పెట్రోల్ ధరలో ఎక్సైజ్ డ్యూటీ పేరుతో కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న దాంట్లో అసలు నిజాయితీ ఉందా అన్నది ఎందుకు ఆలోచించడం లేదు. పెరుగుతున్న పెట్రో ధరలతో కేంద్ర ప్రభుత్వం ఖజానా మాత్రమే నిండేలా చూసుకుంటున్నది. అందుకే బీజేపీ అధికారంలోకి వచ్చినప్ప టి నుంచి సుంకాల రూపంలో కాకుండా సెస్‌ల రూపంలో పెట్రోరేట్లు పెరుగుతున్నాయని గుర్తించాలి. రోడ్స్ అండ్ ఇన్ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ కోసం రూ.18, వ్యవసాయ, మౌలిక వసతులు అభివృద్ధి పేరిట రూ.2.50, ప్రత్యేక అదనపు ఎక్సైజ్ డ్యూటీ పేరిట రూ.11..ఇలా ప్రతి దానికి ఒక్కో పేరు చెప్పి దేశచరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత భారీగా రూ.30పైగా సెస్‌ల పేరుతో మోడీ సర్కార్ దోపిడీ చేస్తున్నది. ఇదేనా దేశభక్తి అంటే అన్నది మోడీ వివరించాలి. బిజెపి నాయకులు వివరించాలి. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి దాదాపు పెట్రో ధరలను రెట్టింపు చేసింది. పెట్రో ధరల పేరిట పట్టపగలు ప్రజలను దోచుకుంటున్న బీజేపీది ఏ రకమైన దేశభక్తి అన్నది చర్చించాలి. అచ్చేదిన్ పేరుతో నీతిసూత్రాలు వల్లిస్తున్న మోడీ చేస్తున్న పాలన ప్రజలను బతుకడానికి అవకాశంలేకుండా చేస్తున్నది. బీజేపీ అవకాశవాద, అసమర్థ విధానాలను చూసిన తర్వాత మోడీపై ఉన్న భ్రమలు తొలగిపోయాయి. ఇటీవల నాలుగు రాష్ట్రాల్లో గెలిపించిన పాపానికి.. ప్రజలకు మోడీ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అన్న బెంగాల్ సిఎం మమతా బెనర్జీ వ్యాఖ్యలు గమనార్హం. కేంద్ర ప్రభుత్వం చేతకాని పాలనతో ప్రజలను పీల్చిపిప్పి చేసేలా జిఎస్టీ పేరుతో పన్నులు, పెట్రో సుంకాలు, నిత్యావసరధరలు పెంచుతూ పోతోంది. అసలు పాలనచేస్తున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. కేవలం పెట్రో ధరలను పెంచడాన్నే అలవాటుగా మార్చు కుందంటే అతిశయోక్తి కాదు. పెట్రో ధరలు ఎందుకు పెరుగుతున్నాయని అడిగిన ప్రతీసారి అంతర్జాతీయ పరిణామాలను బూచిగా చూపుతున్నారు. తాజా ధరల పెరుగుదలకు రష్యా, ఉక్రెయిన్ సంక్షోభాన్ని సాకుగా కేంద్ర మంత్రులు చూపిస్తున్నారు. లోక్‌సభలో దీనిపై చర్చకు ప్రధాని మోడీ రావడం లేదు. నిజానికి ఇన్నేళ్ల లో ఏ సమస్య పైనా బిజెపి చిత్తశుద్ధిగా చర్చకు రాలేదు. పార్లమెంట్ అంటేనే భయపడుతోంది.ప్రభుత్వ పరిపాలన అంటే ప్రజలపై భారీగా పన్నులు వసూలు చేయడమే అన్న స్ఫూర్తితోనే నరేంద్ర మోదీ సర్కార్ పనిచేస్తున్నట్టు కనిపిస్తోంది. ప్రజలను దోపిడీ చేయడమే లక్ష్యంగా కేంద్రంలోని బీజేపీ సర్కారు పనిచేస్తుందనడంలో సందేహం లేదు. దేశంలోఉన్న వనరులను వినియోగించి సంపదను సృష్టించి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ.. సృష్టించిన సంపదను ప్రజలకు పంపిణీ చేయాల్సింది పోయి..దేశ సంపదను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్న తీరు దారుణం కాక మరోటి కాదు. దేశంలో పాలన ఇలాగే కొనసాగితే శ్రీలంక లాగే ప్రజలు రోడ్డెక్కాల్సిన దుస్థితి రావచ్చు. కేవలం పన్నుల పేరిట ప్రజలను పీల్చిపిప్పి చేయడమే పరిపాలనగా భావిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపే రోజు తప్పకుండా వస్తుంది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

## అలవాటు- పొరబాటు

కిట్టు మాటిమాటికీ గోళ్ళు కొరకడం వూసి వేయడం చేసేవాడు .

అటు బడిలో "చీ గోళ్ళు కొరకడం ఏంటి ?చిరాగ్గా" అని తోటి పిల్లలు చీదరించు కునే వారు

ఇటు ఇంట్లో "గోళ్ళు కొరకడం ఏంట్రా ?"అని తల్లిదండ్రులు చివాట్లు పెట్టేవారు.

ఓ రోజు సైన్స్ టీచర్ పాఠం చెప్తూ .."ప్రతిరోజూ ఉదయమే గ్లాసుడు పాలు తాగాలి ,ప్రతి రోజు స్నానం చేయాలి ,వారానికోసారి తలస్నానం చేయాలి ,నెలకోసారి జుట్టు కత్తిరించుకోవాలి ,ఎప్పటికప్పుడు గోటి కత్తెర ( నేయిల్ కట్ ర్) తో కట్ చేసుకోవాలి , బ్లేడు తో కాదు సుమా" అంటూ చెప్ప సాగారు.

"కిట్టు ఎప్పుడు పడితే అప్పుడు గోళ్ళు కొరుకు తా డు" అని పిల్లలు అందరూ ముక్త కంఠంతో చెప్పారు .



"కిట్టు నిజమేనా ?అని గద్దించారు సైన్స్ టీచర్ .

"అవును టీచర్ "అనీ నిలబడి చేతులు కట్టుకుని మెలికలు తిరిగి గాడు కిట్టు

గోళ్ళు కొరకడం ఏంటి? నీ గోళ్లు పిప్పర రమెంటు బిళ్ళ లా. కొరక డానికి? "అని అడిగారు టీచర్ .

తోటి పిల్లలు అందరూ గొల్లున నవ్వారు !

కిట్టుకి ఏడుపు వచ్చింది , బోరున ఏడ్చేశాడు

ఏడవడం కాదు రా ముందు ఆ అలవాటు మానుకో ,లేకపోతే నీ ఆరోగ్యాన్ని నీవే చేతులారా పాడు చేసుకున్న వాడ వుతావ"ని గట్టిగా మందలించారు సైన్స్ టీచర్

మరో రోజు తెలుగు టీచర్ పాఠం చెప్తూ "మంచి అలవాట్లు లేకపోయినా పర్వాలేదు, కానీ చెడు అలవాట్లు ఉ ఒడకూడదర్రా "అన్నారు

అంతే కిట్టు నోట్లో పెట్టబోయే చేతి వేళ్ళను ఆపేశాడు

"ఏమర్రా పిల్లలు !మీకు ఉన్న మంచి అలవాట్లను ,అలాగే చెడు అలవాట్లను చెప్పండి?"అని అడిగారు మళ్ళీ తెలుగు టీచర్.

క్లాసులో పిల్లలు అందరూ తమ అలవాట్లను ,పొరపాట్లను కూడా చెప్ప సాగారు

ఇక కిట్టు వంతు వచ్చింది నిల్చున్నాడు చేతులు కట్టుకో సాగాడు మళ్ళీ వే ళ్లు నోట్లో పెట్టుకో పోయాడు తోటి పిల్లలందరూ నవ్వసాగారు

" ఏమైంది రా కిట్టు చేతులు కట్టుకొ లేక పోతున్నావు ?"అని అడిగారు తెలుగు టీచర్

"కాసేపూ గోర్లు కొరకు కుండా ఉండ లేడు టీచర్ "అని తోటి పిల్లలందరూ అన్నారు

"కిట్టు గోళ్ళు కొరకడం చెడు అలవాటు పెద్ద పెద్ద వాళ్ళు కూడా చిన్నప్పుడు చిన్న చిన్న చెడు అలవాట్లతో అల్లరి చేసిన వాళ్లే కానీ ,వారు పెరిగి పెద్దయ్యేకొద్దీ ఆ అలవాట్లు చెడ్డవని గ్రహించారు నెమ్మదిగా ఆ చెడు అలవాట్లను మానుకున్నారు "అని టీచర్ బుద్ధి చెప్పారు.

అప్పటినుండి కిట్టు గోళ్లను ఎప్పటికప్పుడు నేయిల్ కట్టర్ ( గోటి కత్తెర) తో కట్ చేసుకునే వాడు చేతి వేళ్లను నోట్లో పెట్టుకో కుండా ఏదో ఒక పని అంటే చదువుతోపాటు బొమ్మలు గీయడం నేర్చుకో సా గాడు నెమ్మది నెమ్మదిగా గోళ్ళు కొరికే చెడు అలవాటుకు దూరమయ్యాడు కిట్టు ! తోటి పిల్లలందరూ కిట్టు కి దగ్గరయ్యారు.

- అమ్మిన వెంకట అమ్మి రాజు
పేరూరు,ములుగు
9440708656

# అసమ్మతి నేతలకు కాంగ్రెస్ కళ్లెం వేసేనా?

## పార్టీ ప్రతిష్ట దిగజారుస్తున్న నేతలపై ఉదాసీనత తగునా

న్యూఢిల్లీ,ఏప్రిల్7: అసమ్మతి నేతలనే ముఖ్యమంత్రులను చేసిన సంస్కృతి కాంగ్రెస్‌ది. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ



రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. పంజాబ్‌లో ముఖ్యమంత్రిని తిట్టిపోసిన నవజోత్ సింగ్ సిద్దూనే కాంగ్రెస్ నాయకత్వం ప్రోత్సహించి పిసిసి పగ్గాలను అప్పగించింది. దీంతో ఆ పార్టీ మొన్నటి ఎన్నికల్లో మూల్యం చెల్లించుకుంది. గతంలో కోట్ల విజయభాస్కర రెడ్డి, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలోనూ అసమ్మతి నేతలు ఢిల్లీకి క్యూ కట్టేవారు. అధిష్టానానికి పితూరీలు చెప్పేవారు. వారిని కూడా కాంగ్రెస్ ఆదరించేది. అసమ్మతి లేకుండా గగట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. తెలంగాణలో ఇప్పుడు పిసిసి చీఫ్‌గా ఉన్న రేవంత్‌కు కూడా ఆ బాధ తప్పడం లేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పిసిసి అధ్యక్షుడుగా ఉన్నప్పుడు అసమ్మతి నడిపిన వారే ఇప్పుడు రేవంత్‌కు తలనొప్పిగా తయారయ్యారు. కాంగ్రెస్‌లో అసమ్మతి నడిపడం ద్వారా నేతగా బలపడాలన్నదే కొందరి లక్ష్యంగా ఉంటుంది. వార్డు మెంబర్‌గా కూడా గెలవని వృద్ధ నేత విహెచ్ కూడా అసమ్మతి నేతగా ఉంటూ వస్తున్నారు. తాము అసమ్మతి నడపడం వల్ల, పార్టీ నియమించిన నేతనే బలహీనంగా మార్చడం వల్ల పార్టీకిప్రయోజనం ఉ ఒడదని వారికి తెలియనిది కాదు. ఇప్పటికైనా క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిని ఉపేక్షించబోమని అధిష్టానం చెప్పడం సరైన పరిణామమే. తమిళనాడు లో రాహుల్, ప్రియాంకలను విమర్శించిన పార్టీ అధికార ప్రతినిధిపైనే వేటు వేశారు. ఇది రాష్ట్రాల నాయకులపై అసమ్మతి నడిపే వారిపై కూడా అమలు చేస్తే బాగుంటుంది. పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచనలో రాహుల్ ఉన్నట్లుగా లేదు. దాని గురించి ఆ పార్టీ నాయకులు ఆలోచించాల్సి ఉన్నది. ఇందుకు అవసరమైన విశ్వసనీయమైన సమిష్టి నాయకత్వ బృందం ఏర్పర్చుకోవాల్సిన అవసరం ఉన్నది. అధ్యక్షుడిగా రాహుల్ ఉన్నా రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న సోనియా ఇందుకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

### భగత్ సింగ్ విధాన సభలో

# బాంబులు విసిరిన దినం ఏప్రిల్ 8

1929 ఏప్రిల్ 8 తేదీన ప్రజారక్షణ, వ్యాపార వివాదల చట్టాల ఆమోదానికి నిరసనగా భగత్ సింగ్, బతుకేస్వర్ దత్ తో కలిసి కేంద్రీయ విధాన సభ లోకి బాంబులు విసిరారు. భగత్ సింగ్ (1907 సెప్టెంబరు 28 %--% 1931 మార్చి 23) భారత స్వాతంత్ర్య సమర యోధుడు, కరుడుకట్టిన ఉద్యమ కారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమము లో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో ఆయన ఒకడు. ఆ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా నేటికీ కొనియాడ బడుతున్నాడు.

భగత్ సింగ్ పూర్వపు పంజాబ్‌లో, ప్రస్తుత పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలోని సంధు ఝాట్ కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్ , విద్యావతి దంపతులకు జన్మించాడు. భగత్ అనే పదానికి "భక్తుడు" అని అర్థం. భగత్ సింగ్ మూడేళ్ళ పిల్లాడిగా ఉన్నప్పుడు తండ్రి కిషన్ సింగ్, భగత్ సింగ్‌ను చంకకెత్తుకొని, కొత్తగా వేస్తున్న తోటను చూడ్డానికి పొలాల్లోకి వెళ్ళాడు. వెంటనే కిందికి దిగిన భగత్ సింగ్ ఆ మట్టిలో ఆడుకుంటూనే చిన్న చిన్న గడ్డిపరకలను నాటడం మొదలు పెట్టాడు. తండ్రి "ఏం చేస్తున్నావ్ నాన్నా" అని ప్రశ్నిస్తే, భగత్ సింగ్ " తుపాకులు నాటుతున్నా" అని బదులిచ్చాడు. భవిష్యత్తుకు బాల్యం మొలకలు వేసే వయస్సులో తుపాకులను మొలకెత్తించాలని చూడడం ఆయన వ్యక్తిత్వానికి మచ్చుతునక.

13 ఏళ్ల ప్రాయంలోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణో ద్యమానికి సింగ్ ప్రభావితుడ య్యాడు. ఆ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురుతిరిగిన భగత్ ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు, బ్రిటీషు దిగుమతి దుస్తులను తగులబెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడు. లాలా లజపత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928 లో భారత్‌లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసింది.

భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగిం పుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనం గా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమి స్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెం డెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీ తో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చని పోయారు.

ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు



కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. అయితే పొరపాటు గుర్తింపు కారణంగా డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొర పాటుగా స్కాట్ అనుకుని, జైగో పాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. దాంతో పోలీసుల కంటపడకుండా ఉండటానికి భగత్ లాహోర్ పారిపోయాడు. గుర్తు పట్టకుండా ఉ ఒడటానికి గడ్డాన్ని గీసుకోవడం, వెంద్రుకలు కత్తిరించుకోవడం ద్వారా సిక్కు మత విశ్వాసాల ఉల్లంఘనకు సింగ్ పాల్పడ్డాడు.

భగత్ సింగ్ వంటి విప్లవకారులను అణచివేయడం కోసం భారత రక్షణ చట్టమును తీసుకు రావడం ద్వారా పోలీసులకు బ్రిటీష్ ప్రభుత్వం మరింత అధికారం కల్పించింది. ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అది ఆమోదితం కానున్న కేంద్ర శాసనసభపై బాంబు పేలుడుకు హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘం వ్యూహరచన చేసింది. బాంబు పేలుడుకు భగత్ సింగ్ ప్రయత్నించకుండా మరో ప్రముఖ విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ అడ్డుకున్నాడు. అయితే సింగ్ ఆశయాలను అంగీకరించే విధంగా మిగిలిన పార్టీ సభ్యులు ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చారు. శాసనసభ వసారాపై భగత్ సింగ్‌తో పాటు మరో విప్లవకారుడు 8 ఏప్రిల్ 1929న సింగ్, దత్‌లు బాంబు విసిరి, "ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తు పలు కరపత్రాలను వెదజల్లారు. కేంద్ర అసెంబ్లీ ఆవరణలో కరపత్రం విసిరివేత, బాంబు దాడి వల్ల ఏ ఒక్కరూ మరణించడం గానీ గాయపడటం గానీ జరగలేదు. తమ వ్యూహంలో భాగంగా ఉద్దేశ్యపూర్వకంగానే జాగ్రత్తలతో దాడి చేసినట్లు సింగ్, దత్ అంగీకరించారు. బాంబు గాయపరిచేటంత శక్తివంతమైంది కాదని బ్రిటీష్ ఫోరెన్సిక్స్ విచారణాధికారులు కూడా తేల్చిచెప్పారు. వాస్తవానికి బాంబు జనాలకు దూర బాంబు దాడి తర్వాత సింగ్, దత్ ఇద్దరూ లొంగిపోయారు.

సింగ్ అరెస్టు అనంతరం శాసనసభ పేలుడుపై విచారణ నేపథ్యంలో జే. పీ. సాండర్స్ హత్య వెనుక ఆయన హస్తంపై బ్రిటీష్ ప్రభుత్వం ఆరా తీసింది. హత్యకు సంబంధించి భగత్ సింగ్, రాజ్‌గురు , సుఖ్‌దేవ్‌లపై అభియోగాలు మోపారు. భారత స్వాతంత్ర్యానికి తన గళాన్ని వినిపించుకునేందుకు న్యాయస్థానాన్నే ఒక ప్రచార వేదికగా మలుచుకోవాలని భగత్ సింగ్ నిర్ణయించుకున్నాడు. హత్యా నేరాన్ని అంగీకరించిన ఆయన విచారణ సమయంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రకటనలు చేశాడు.

ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చి నందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. 'ఔితీథ్థిత్ శీట జుఇవఎెబ్అశీఅ రాఅ రావత్‌వఅఎవ రాట ణమ్ఫ్ష్ర చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# పెట్రో ధరల పెంపుతో మోడీ పతనం ఖాయం

## ప్రజల ఆగ్రహంలో కొట్టుకు పోవడం తప్పదు: చారి

హైదరాబాద్,ఏప్రిల్7 : పెట్రో ధరల బాదుడు ఆపకపోతే.. ప్రజలు కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని తిరస్కరించడం ఖాయమని మాజీకేంద్రమంత్రి, టిఆర్ఎస్ సనీఇయర్ నేత ఎస్. వేణుగోపాల చారి అన్నారు. పెట్రో రేట్ల పెరుగుదలతో ప్రతీ ఒక్కరి దైనందిత జీవితం తీవ్రంగా ప్రభావిత మవుతోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో వాడే గ్యాస్, పప్పు, ఉప్పు, ఔషధాల ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయన్నారు. సామాన్యుడి బతుకు దినదిన గండంగా.. బీజేపీ హయాంలో గ్యాస్ బండ.. మోయలేని గుదిబండగా మారిందని ఆరోపించారు. దీంతో మోడీ చెప్పిన పకోడీలు అమ్ముకుని బతికే పరిస్థితి కూడా లేదని, పెట్రో ధరల పెంపుతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరోగమన దశలోకి వచ్చిందన్నారు. ప్రజలు బైకులు, కారులు వదిలేసే పరిస్థితి నెలకొంటున్నదని అన్నారు. వంట గ్యాస్ వెయ్యి దాటడంతో మళ్లీ కట్టెల పొయ్యే దిక్కైందన్నారు. వ్యవసాయ పెట్టుబడివ్యయం పెరిగిపోతున్నదని, ఇన్నేళ్ల పాలనలో బీజేపీ సాధించిన ఘనకార్యాలు ఏమన్నా ఉన్నాయా? అంటే అవి పెట్రో వాతలు.. ధరల మోతలేని విమర్శించారు. అధికారంలోకి రావడానికి ముందు పెట్రో ధరల పెంపును రాజకీయాస్త్రంగా మార్చుకున్న నరేంద్ర మోదీ ఆనాటి తన మాటలు, చేతలను ఒకసారి గుర్తు తెచ్చుకోవా లని హితవు పలికారు. పెట్రో ధరల పెంపును అడ్డుకోవడంలో విఫలమయ్యామని దేశ ప్రజలను క్షమాపణ కోరాలని చారి డిమాండ్ చేశారు. పెట్రో ధరల పెంపు ధర్మసంకటం అన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాటల్ని ప్రజలు సీరియస్‌గా పట్టించుకున్న రోజు, ధర్మ సంకటాన్ని వీడి కేంద్ర ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి త్వరలోనే వస్తుందన్నారు. పెట్రో ధరల బాదుడు ఆపకపోతే.. ప్రజాక్షేత్రంలో తిరస్కారం తప్పదు అన్న సంగతిని గుర్తుంచుకుని వెంటనే పెట్రో, గ్యాస్ ధరల పెంపుని ఆపాలన్నారు. ప్రజలకు ప్రయోజనం కలిగేలా పెట్రో రేట్లను తగ్గించేందుకు వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతీ రోజూ ప్రజల రక్తం పీల్చేలా పెంచుతున్న పెట్రో ధరల పెంపుపైన కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేరోజు వస్తుందని పేర్కొన్నారు.



## మోడీని గద్దెదించే వరకు
# విశ్రమించం



మొదటిపేజీ తరువాయి..

ఎంత బలుపు, కండకావరం అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. ధాన్యం సేకరణ విషయంలో కేంద్ర నిర్లక్ష్యపూరిత వైఖరిని నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల కేంద్రంలో టీఆర్ఎస్ చేపట్టిన నిరసన దీక్షలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీజేపీ పార్టీకి చెందిన గల్లీ నాయకులు ఒక మాట, ఢిల్లీ నాయకులు ఒక మాట మాట్లాడి రైతుల్లో అయోమయాన్ని సృష్టించారు. ధాన్యం సేకరణ విషయంలో ఎవరిది తెలివి తక్కువతనం.. మీ కేంద్రానిదా? తెలంగాణ రైతులదా? అని కేటీఆర్ నిలదీశారు. బీజేపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టడం ఖాయమన్నారు. నూకలు తినమని చెప్పిన పార్టీకి తోకలు కత్తిరించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం రైతులను వంచిస్తున్నదని కేటీఆర్ విరుచుకుపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారు. ఎండకాలంలో మనం పండించే వరి పంటను కొనాలని అడిగితే.. కేంద్రం నుంచి ఉలుకు పలుకు లేదు. మీ బియ్యం తినమని పీయూష్ గోయల్ అంటున్నాడు. నూకలు తినడం నేర్పించండని వెటకారంగా మాట్లాడిండు. మంత్రులను మీకేం పనిలేదా అని అవమానపరిచిండు. ఉప్పుడు బియ్యానికి గిరాకీ లేదని పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నడు. సంవత్సరానికి కోటి మెట్రిక్ టన్నుల పైచిలుకు ఉప్పుడు బియ్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా 80 నుంచి 90 దేశాలకు కేంద్రం ఎగుమతి చేస్తున్నది. కానీ పీయూష్ గోయల్ సిగ్గు, లజ్జ లేకుండా అబద్దాలు చెబుతూ.. ఉప్పుడు బియ్యం కొనడం లేదని చెప్తుండు. విద్వేషాన్ని రెచ్చగొట్టేలా కేంద్రమంత్రి మాట్లాడుతుండు. యాసంగిలో వరి సాగు చేయమని రైతులను బండి సంజయ్ రెచ్చగొట్టాడు.. కేంద్రాన్ని ఒప్పించి ప్రతి గింజను కొంటామని చెప్పిండు. కానీ ఇప్పుడేమో ముఖం చాటేశాడు. కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి కూడా అబద్దాలు చెప్పాడు. రా రైస్, బాయిల్డ్ రైస్‌ను కేంద్రతో కొనిపిస్తామని కిషన్ రెడ్డి చెప్పాడు.. ఆయన కూడా పత్తా లేదని కేటీఆర్ దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ భారతదేశానికి ప్రధాని కాకముందు చాలా మాటలు చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. తనను ప్రధాని చేస్తే జీవితాలను మార్చేస్తనని మోదీ చెప్పాడు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్నాడు. పేదలందరికీ పెద్దపీట వేస్తానని నమ్మబలికాడు. చాయ్ పే చర్చ అని చెప్పి.. ప్రజలను మోసం చేసిండు. ఇప్పుడు దేశంలో ఎక్కడ చూసినా ధాన్యం సేకరణపై, పెరిగిన పెట్రోల్, డీజిల్, సిలిండర్ ధరలతో పాటు, నిత్యావసర వస్తువుల ధరలపై చర్చ జరుగు తోందని కేటీఆర్ పేర్కొన్నారు. ఎనిమిదేండ్లలో సిలిండర్ ధరలు పెరిగిపోయాయి. సిలిండర్ వెయ్యి అయింది.. మళ్లీ కట్టెల పొయ్యి దిక్కైంది అని కేటీఆర్ విమర్శించారు. మోదీ పాలనలో సామాన్యుల జీవన స్థితిగతులు మారలేదు. చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని మోదీ నాడు డిమాండ్ చేశారు. ఎనిమి దేండ్ల కిందట క్రూడ్ ఆయిల్ ధర 105 డాలర్లు మాత్రమే. ఈరోజు కూడా క్రూడాయిల్ ధర అంతే ఉంది. కానీ ఆ రోజు పెట్రోల్ ధర రూ. 70.51 పైసలు, డీజిల్ ధర రూ. 53.78 పైసలు ఉండే. కానీ ఈరోజు ముడి చమురు ధర మారలేదు. కానీ పెట్రోల్ ధర రూ. 120కి, డీజిల్ ధర రూ. 104కు చేరుకుంది. ఇది ఎవరి చేతకాని తనమో ఆలోచించాలి. సామాన్య ప్రజల నడ్డి విరుగుతున్నా.. మోదీకి మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేదు. ప్రజలను నమ్మించి, మోసం చేసి అధికారంలోకి వచ్చిన మోదీ ఇప్పుడు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్ల కొనుగోళ్ల విషయంలో కేంద్రంతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమైన టీఆర్ఎస్ తన ఆందోళనలో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, సమావేశాలతో నిరసనలు తెలిపింది. రైతుల ఇండ్లపైనల్లజెండాలు ఎగురేసింది. తెలంగాణ రైతులు పండించిన వడ్లను కేంద్రమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. ఇప్పటికే అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు చేపట్టిన టీఆర్ఎస్.. బుధవారం రాష్ట్రంలో జాతీయ రహదారు లను దిగ్బంధించింది. ఇదే క్రమంలో గురువారం అన్ని జిల్లాల్లో రైతు మహాధర్నాలను చేపట్టింది. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రైతులు,టీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనల్లో పాల్గొన్నారు. కేంద్రంలోని మోదీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలుచోట్ల మోదీ దిష్టి బొమ్మలను దహనం చేశారు. కేంద్రం వడ్లను కొనుగోలు చేసే వరకు ఉద్యమం ఆగదని నేతలు నినదిం చారు. ఈ ఆందోళనలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసనలు కొనసాగించారు. ఇదిలావుంటే ధర్నాల్లో కేవలం టిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలే కనిపించారు. ఎక్కడా రైతులు కానరాలేదు. రైతుల కోసం టీఆర్ఎస్ నేతలు పోరాడుతున్నా.. వారి నుంచి మద్దతు రాకపోవడంపై పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా రెండు రోజులుగా టీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు కొనసాగుతున్నాయి. కేంద్రం తెలంగాణపై కక్ష్య పూరితంగా వ్యవహరిస్తోందని మంత్రులు ఆరోపణలు గుప్పించారు. కేంద్రం దిగివచ్చేంతవరకు తమ నిరసనలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఇదిలా ఉంటే.. టీఆర్ఎస్ ఆందోళనల్లో రైతులు కనబడకపోవడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో తెలంగాణలో పండిన యాసంగి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని టీఆర్ఎస్ మరోసారి డిమాండ్ చేసింది. వడ్లు కొనకుండా రైతులను ఆగం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించింది. వడ్లు కొంటామని ఒకరు, కొనబోమని మరొకరు.. నూకలు తినాలని ఇంకొకరు.. తెలంగాణ ప్రజలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు పిలుపు మేరకు పార్టీ శ్రేణులుగురువారం రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేశారు. వడ్ల కుప్పలు, వరి గొలుసులతో రైతులు తరలివచ్చి కేంద్రం తీరుపై ధ్వజమెత్తారు. అనేక చోట్ల టీఆర్ఎస్ శ్రేణులు, రైతులు స్వచ్ఛందంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రైతు బతుకులతో చెలగాటం', దేశం కోసం ధర్మం కోసం వడ్లు కొనాలి' అంటూ నినదించారు. రైతులు ఎడ్లబండ్లపై ర్యాలీగా వచ్చి హైవేలను ముట్టడించారు. తెలంగాణ రైతు బతుకుల్లో చీకటి నింపేలా కుట్రలు చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై గులాబీ శ్రేణులు నిప్పులు చెరిగాయి.

ధాన్యం కొనబోమన్న కేంద్రంపై ఉద్యమ కార్యాచరణలో భాగంగా గురువారం హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో టీఆర్ఎస్ మహా ధర్నా కార్యక్రమాలు చేపట్టింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సిరిసిల్లలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రులు తమ జిల్లాల్లో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాల బాధ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేంద్రం మెడలు వంచైనా ధాన్యం కొనిపిస్తాం. అన్నదాతల కోసం రాజీలేని పోరాటం చేస్తామని మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్‌లో అన్నారు. ధాన్యం కొనుగోలులో కేంద్రం పంజాబ్‌లో ఒకలా, తెలంగాణలో మరోలా వ్యవహరిస్తున్నది. సీఎం కేసీఆర్ పెట్టుబడి సాయం, 24 గంటల ఉచిత విద్యుత్తు, సాగునీరు అందించడంతో రైతులు పండించిన పంటను తీసుకోకుండా, కేంద్రం రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతున్నది. 20 ఏండ్లుగా ఎట్లా కొంటున్నరో ఈ సారి కూడా అలాగే కొనాలి. లేకుంటే ఢిల్లీకి వచ్చి కేంద్రం, బీజేపీ నేతల ముఖాన ధాన్యాన్ని కుమ్మరిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యాసంగిలో పండించిన వరి పంటను కొనాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో చేపట్టిన మహా ధర్నాలో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొంటున్నారు. నిరసన కార్యక్రమంలో సబితా వరి కంకులను చేత పట్టుకోని నిరసన తెలిపారు. వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన జరుగుతున్న మహా ధర్నాలో జడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, పట్నం నరేందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్, జిల్లాలోని ఎంపిపిలు, జడ్పిటిసిలు, మునిసిపల్, మార్కెట్, సొసైటీల చైర్మన్లు, పార్టీ అధ్యక్షులు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, రైతు బంధు నేతలు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇక్కడి రైతులపై కక్ష కట్టింది. ఇందులో భాగంగా యాసంగి వడ్లను కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తున్నది. కేంద్ర మంత్రి గోయల్ రాష్ట్ర ప్రజలను అవమానించేలా నూకలు తినడం అలవాటు చేయమని చెప్పడం ఆయన అహంకారం ధోరణికి నిదర్శనం అని మంత్రి సబిత అన్నారు. ఇతర రాష్ట్రాల్లో రెండు పంటలు కొనుగోలు చేస్తున్న కేంద్రం, తెలంగాణ విషయంలో అన్యాయం చేస్తున్నది. రైతులను వరి సాగు చేయాలని చెప్పిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దమ్ముంటే కేంద్రం చేత వడ్లు కొనుగోలు చేయించాలి. వడ్ల కొనుగోళ్ల విషయంలో కేంద్ర మంత్రి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు. బాయిల్డ్ రైస్‌ను విదేశాలకు ఎగుమతి చేస్తూ ఈ బియ్యం ఎవరూ కొనడం లేదని దగాకోరు మాటలు మాట్లాడుతున్నారు. కేంద్రం మెడలు వంచి వడ్లను కొనిపిస్తామని అన్నారు.

దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ వడ్లను కొనబోమని కేంద్రం చెప్తున్నది. తెలంగాణ రైతులు ఈ దేశంలో లేరా? అని అన్నారు. అన్నదాతల కోసం రాజీలేని పోరాటం చేస్తాం. ధాన్యం కొనుగోలులో కేంద్రం పంజాబ్‌లో ఒకలా, తెలంగాణలో మరోలా వ్యవహరిస్తున్నది. సీఎం కేసీఆర్ పెట్టుబడి సాయం, 24 గంటల ఉచిత విద్యుత్తు, సాగునీరు అందించడంతో రైతులు పండించిన పంటను తీసుకోకుండా, కేంద్రం రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతున్నది. 20 ఏండ్లుగా ఎట్లా కొంటున్నరో ఈ సారి కూడా అలాగే కొనాలని అన్నారు.

అప్పుడేమో తెలంగాణ కోసం కొట్లాడాం.. ఇప్పుడేమో రైతల కోసం పోరాడుతున్నాం..పోరాటాలు మాకు కొత్త కాదని మంత్రి మంత్రి హరీశ్ రావు అన్నారు. కేంద్రం వడ్లు కొనుగోలు చేసేంతవరకు ఊరుకునేది లేదని మరోసారి వెల్లడించారు. ధాన్యం కొనుగులు చేయడం అనేది కేంద్ర ప్రభుత్వ బాధ్యతన్న మంత్రి.. ఉద్దేశ్య పూర్వకంగానే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులను ఇబ్బందులు పెడుతుందోని ఆక్షేపించారు. కార్పొరేట్ లకు పక్షపాతిగా వ్యవహరిస్తున్న బిజెపికి పేదలు, కార్మికులు అంటే పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోదీ సర్కార్.. రైతుల పెట్టుబడిని రెట్టింపు చేసిందని ఎద్దేవా చేశారు. కేంద్రం మెడలు వంచి రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేయిస్తామని ఉద్ఘాటించారు. బీజేపీ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటోందని మంత్రి హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. 16 లక్షల 50 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. కానీ వాటిని భర్తీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంజాబ్ రైతుల లాగా మన రైతులు కూడా విజయం సాధించాలని కోరారు. కరెంట్ కోతలు లేకుండా రైతులకు విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రేపు రైతులందరూ ప్రతి ఇంటి మీద నల్ల జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం ఇలాగే వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ఒక్క పిలుపు ఇస్తే వేల మంది రైతులు వచ్చారు. రైతుల పక్షణ పోరాటం చేస్తున్నాం. ఖచ్చితంగా రైతులు విజయం సాధిస్తారు. పంజాబ్ లో వడ్లు కొన్నట్లే తెలంగాణలోనూ వడ్లు కొనాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ బడా బడా పరిశ్రమ యజమానులకు వత్తాసు పలుకుతోంది. అచ్చేదిన్ అచ్చేదిన్ అన్న బీజేపీ నేడు సచ్చేదిన్ అనేలా చేస్తోంది. ధరలు పెంచడం తప్ప, తగ్గించడం బీజేపీ ప్రభుత్వానికి తెలియదు. రైతుల కోసం అన్ని చేసింది టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో చేసింది. ఉచిత కరెంట్ ఇచ్చేందుకు రూ.12వేల కోట్లు ఖర్చు చేశాం. అబద్దాలు ఆడడం తప్ప నిబద్ధత తెలియని పార్టీ బీజేపీ పార్టీ. మోడీ అంటే మోదుడు..బీజేపీ అంటే బాదుడు.. గత 14 రోజుల నుండి పెట్రోల్ పెరుగుతూనే ఉంది. పేదవాడు బతికే పరిస్థితి లేదు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఎవరిని పట్టించుకోవడం లేదన్నారు.

---

#### తెలంగాణలో పండే ప్రతి ధాన్యం గింజనూ
## కేంద్ర ప్రభుత్వం కొనాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

ఎఫ్ సీఐకి ఎలాంటి వార్షిక క్యాలెండర్ లేకపోగా, ధాన్యం సేకరణకు సరైన విధానం సైతం లేదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఎఫ్ సీఐ వివిధ రాష్ట్రాల నుండి ఒక పద్దతి లేకుండా ధాన్యాలను కొంటోందన్న ఎమ్మెల్సీ కవిత, ప్రతి ఏడాది ఎఫ్ సీఐ పంట కొనుగోలుకు సంబంధించిన వార్షిక క్యాలెండర్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వార్షిక క్యాలెండర్ ప్రకారం ప్రతి రాష్ట్రం ఏ పంట పండించాలి అనే విషయంపై అక్కడి రైతులకు స్పష్టత ఇచ్చే అవకాశం ఉంటుందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రాష్ట్రం, కులం, మతంతో సంబంధం లేకుండా, ఎక్కడ ఉన్నా రైతు రైతేనని, కేంద్రం ఒక్కో రాష్ట్ర రైతులను ఒక్కోలా పరిగణించకూడదని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

**సాగులో అద్భుతమైన ప్రగతి**

దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ నేపథ్యం భిన్నమైనదన్నారు ఎమ్మెల్సీ కవిత. ఒకప్పుడు నీటి కొరత ఉన్న తెలంగాణలో, గత 8 సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ గారి విధానాలతో అద్భుతమైన సాగునీటి వసతులు ఏర్పాటు చేయడంతో పాటు, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. రైతుల నుండి నీటి పన్ను వసూలు చేయని ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్న ఎమ్మెల్సీ కవిత, రైతు బంధు పథకంతో ఎకరానికి ప్రతి ఏడాది రూ. పదివేల పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలతో తెలంగాణలో వరి ధాన్యం దిగుబడి రెట్టింపు అయిందని, దీంతో ధాన్యం వినియోగం అనంతరం అనేక మిగులు ధాన్యం తెలంగాణలో ఉంటోందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. దీంతో ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అనేక సార్లు కోరామని, ధాన్యం కొనుగోలుపై గతంలో హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు మాట తప్పిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు.

వరి ధాన్యం కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో రాష్ట్రంలోని 61 లక్షల మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. పంజాబ్ లో కొంటున్న విధంగానే తెలంగాణ లోనూ ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనాలని కేంద్రాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్సీ కవిత, బాయిల్డ్ రైస్, ముడి బియ్యం అంటూ కండిషన్ లు పెట్టకూడదన్నారు.

తెలంగాణ రైతులు ధాన్యం కొనుగోలుకై జాతీయ రహదారులపై చేస్తున్న నిరసనలతో ఇబ్బంది పడ్డ ఇతర రాష్ట్రాల ప్రజలు ధాన్యం కొనుగోలు అంశాన్ని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి పియూష్ గోయల్ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. తెలంగాణ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు, ఢిల్లీ వీదుల్లో ఉద్యమాలు చేసే పరిస్థితి తీసుకురావద్దని బీజేపీ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత సూచించారు.

---

#### కేంద్ర ప్రభుత్వం యాసంగిలో వడ్లు
## కొనుగోలు చేయాలిసిందే

మొదటిపేజీ తరువాయి..

మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంట్, రైతు బంధు, రైతు భీమా, వివిధ రకాల సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల



ఆధారాభిమానలను అంధుకొంటుందని చెప్పారు.
తెరాస ప్రభుత్వాన్ని అస్థిరపర్చాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మంత్రి ఈశ్వర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. దీక్షలో మహిళ రైతులు, నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుబట్టారు.
కార్యక్రమంలో జెడ్పి చైర్పర్సన్ దావా వసంత సురేష్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ,కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్, జెడ్పి వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్, జెడ్పిటిసీలు, ఎంపిపిలు, మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గట్టు సతీష్, ఎల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గోలి శ్రీనివాస్, గంద్ర రమాదేవి, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

---

## ఒకరోజు ముందుగానే ముగిసిన పార్లమెంట్
### ఉభయ సభలు నిరవధికంగా వాయిదా
### పలు కీలక బిల్లులను ఆమోదింపచేసుకున్న ప్రభుత్వం

న్యూఢిల్లీ,ఏప్రిల్7: పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు షెడ్యూల్ కంటే ఒక రోజు ముందే ముగిసిపోయాయి. 8న సమావేవాలు ముగుస్తాయని ప్రకటించినా ఒకరోజు ముందు



పార్లమెంటు ఉభయ సభలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 14న మొదలై షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 8 శుక్రవారం వరకు జరగాల్సి ఉండగా ఒకరోజే ముందే ముగిశాయి. ఈసారి బడ్జెట్ ఆమోదంతో పాటు కీలక బిల్లులైన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (సవరణ) బిల్లు, క్రిమినల్ ప్రొసీజర్ (ఐడెంటిఫికేషన్) బిల్లులకి పార్లమెంటు ఆమోద ముద్ర వేసింది. గురువారం సభ ప్రారంభమైన వెంటనే.. సమావేశాలను ముగిస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. రాజ్యసభలో మాత్రం చివరి రోజు కూడా విపక్షాల ఆందోళనలు కొనసాగాయి. ఛైర్మన్ వెంకయ్యనాయుడు.. సభ వాయిదా ప్రకటనను చదివే సమయంలో కాంగ్రెస్, శివసేన ఎంపీలు నినాదాలు చేశారు. భాజపా నేత కిరీటి సోమయ్య అక్రమ నిధుల మళ్లింపు విషయంపై చర్చ జరపాలని శివసేన డిమాండ్ చేయగా.. కాంగ్రెస్ అందుకు మద్దతు పలికింది. ధరల పెరుగుదలపై చర్చ జరపలేదని టీఎంసీ ఎంపీ డెరెక్ ఒబ్రియన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. రెండు విడతల్లో సమావేశాలు నిర్వహించారు. తొలి విడత ఫిబ్రవరి 11న ముగిసింది. మొదటి దశ సమావేశాల్లోనే బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. కొద్దిరోజుల విరామం తర్వాత ఉభయ సభలు.. మార్చి 14న రెండో విడత కోసం సమావేశమయ్యాయి. ఏప్రిల్ 8 వరకు ఈ సమావేశాలు కొనసాగాల్సి ఉంది. ఈ సమావేశాల్లో కీలక బిల్లులను కేంద్రం ఆమోదించుకుంది.

---

## రైతులను ఆదుకోకుండా ధర్నాలా?
### కేసీఆర్‌పై మండిపడ్డ వైఎస్ షర్మిల

ఖమ్మం,ఏప్రిల్7: రైతుల కోసం కొట్లాడుతున్నానన్న సీఎం కేసీఆర్ కేంద్రం వద్ద ఎందుకు సంతకం పెట్టాడని వైఎస్సార్‌టీపీ అధినేత్రి షర్మిల ప్రశ్నించారు. రైతు సంక్షేమమే ముఖ్యమైతే ఆరోజు సంతకం పెట్టకుండా ఢిల్లీలో ధర్నా ఎందుకు చేయలేదని నిలదీశారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మ రైతు వేదిక వద్ద ధర్నాలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. పిల్లిని చూసి ఎలుక దాక్కున్నట్లు ప్రధాని మోదీ తెలంగాణ రాష్ట్రం వస్తే కేసీఆర్ ఎదురుపడకుండా దాక్కున్నాడు. ఆనాడు సంతకం పెట్టి రైతులను బావిలో తోసి నిండా ముంచిన కేసీఆర్.. ఈ రోజు ఢిల్లీలో రక్షించండంటూ డ్రామాలు ఆడుతున్నాడు. ఖమ్మం జిల్లా మంత్రి ఎవరి మీద.. ఎందుకోసం ధర్నా చేస్తున్నారు? పరిపాలన చేతకాక, వడ్లు కొనడం చేతకాక టిఆర్ఎస్పార్టీ ధర్నాలు చేస్తోందని మండిపడ్డారు. ప్రజలు ఎన్నుకుంది ప్రజల సమస్యలు పరిష్కరించాలని కానీ ధర్నాలు చేయడానికి కాదు. రైతు పండించిన పంట ఎందుకు కొనడం లేదని.. ధర్నాలు చేస్తే కేసీఆర్ మీద చేయాలి. తెలంగాణలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతి పక్షాలు లేవు. ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఏర్పడిందని పేర్కొన్నారు.

---

## దేశంలో తెలంగాణ భాగంకాదా
### వడ్లు కొనాలంటే ఎందుకీ వివక్ష
### ధాన్యం సేకరించే బాధ్యత లేదా
### సంగారెడ్డి ధర్నాలో మంత్రి తలసాని

సంగారెడ్డి,ఏప్రిల్7: తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని కొనే బాధ్యత కేంద్రానికి లేదన్నట్లుగా వ్యవహరిస్తోందని, తెలంగాణ ఈ దేశంలో భాగం కాదా అని మోదీ సర్కారును మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రశ్నించారు.



తెలంగాణలో పండిన ప్రతిగింజనూ కొనుగోలుచేయాలని డిమాండ్ చేసారు. ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్‌రెడ్డి, క్రాంతికిరణ్, మాణిక్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీరెడ్డి, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్, కార్పొరేషన్ల చైర్మన్లు ఎర్రోల్ల శ్రీనివాస్, దేవిప్రసాద్‌తో కలిసి సంగారెడ్డిలో గురువారం నిర్వహించిన నిరసనదీక్షలో తలసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలుచేస్తున్నారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ సస్యశ్యామలం అయ్యిందన్నారు. దేశానికి అన్నంపెట్టే అన్నపూర్ణగా ఎదిగిందన్నారు. కానీ, తెలంగాణలో పండిన వడ్లు కొనకుండా కేంద్రంలోని బీజేపీ సర్కారు ఇబ్బంది పెడుతున్నదని మండిపడ్డారు. తమ రైతులు పండించిన ధాన్యాన్ని కొనాలని కేంద్రమంత్రి గోయల్‌ను కోరితే, అవమానించిపంపారని మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మండిపడ్డారు. తెలంగాణ ప్రజలకు నూకలు తినిపించడం అలవాటు చేయాలని హేళనగా మాట్లాడారన్నారు. తెలంగాణ రైతులంతా కలిసి బీజేపీ నాయకులకు నూకలు తినే పరిస్థితి తీసుకొస్తామన్నారు. ఐదురాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఓటమి భయంతోనే రైతు చట్టాలను వెనక్కి తీసుకున్నారని బీజేపీని విమర్శించారు.
తెలంగాణ ప్రజలు కన్నెర్రజేస్తే ఢిల్లీలో బీజేపీ సర్కారు గద్దె దిగుతుందని హెచ్చరించారు. బీజేపీకి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రాజ్యాంగ పరిధిలో పనిచేయాల్సిన గవర్నర్‌ను అడ్డుపెట్టుకొని మోడీ సర్కారు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. తెలంగాణలో పండిన ప్రతి గింజనూ కొనేదాకా తాము రైతుల పక్షాన పోరాటం చేస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హెచ్చరించారు. ఢిల్లీలో దీక్ష చేసి, తెలంగాణ రైతుల సత్తా చూపిస్తామన్నారు. బీజేపీపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహిపాల్‌రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మాట్లాడుతూ, తెలంగాణ రైతులను రెచ్చగొట్టి వరి సాగు చేయించింది బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు బండి సంజయ్ అని చెప్పారు. ఇప్పుడు ధాన్యం కొనబోమని కేంద్రం చెబుతుంటే రాష్ట్ర బీజేపీ నాయకులు మాట్లాడం లేదని మండిపడ్డారు. తెలంగాణ రైతులపట్ల కేంద్ర సర్కారు నిరంకుశంగా వ్యవహరిస్తోందన్నారు. తెలంగాణలోని రైతులందరూ శుక్రవారం నల్ల జెండాలతో నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. కేంద్ర సర్కారు రైతు వ్యతిరేక ప్రభుత్వమని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ వడ్లు కొనేదాకా రైతుల తరపున పోరాడతామన్నారు.

---

## కెసిఆర్‌పై కేంద్రం కక్షసాధింపు

మహబూబాబాద్,ఏప్రిల్7: సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో రైతు రాజు అయ్యాడు. రాష్ట్రం అన్నపూర్ణగా అవతరించడం తట్టుకోలేని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేసీఆర్ మీద కక్ష సాధింపు కోసం ఇక్కడి రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా ఇబ్బంది పెడుతుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ధాన్యం



కొనుగోలులో కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి వ్యతిరేకంగా టీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్షలో మంత్రి పాల్గొని మాట్లాడారు. రాజకీయంగా మనం ఏ స్థాయి నాయకుల అయినా ముందుగా రైతు బిడ్డలం. వ్యవసాయాన్ని ఆధారంగా చేసుకుని జీవిస్తున్నాం. రైతు సంతోషంగా ఉంటే, రెండు పంటలు పండిస్తే దేశమంతా అందరూ కడుపు నిండా అన్నం తింటారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం వివక్షకు గురైంది. తెలంగాణ ఏర్పడితే ఇక్కడి రైతు సంతోషంగా ఉంటాడని, నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో కేసీఆర్ ఉద్యమం చేపట్టి రాష్ట్రం సాధించారు. వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని అనతి కాలంలోనే దేశానికి అన్నపూర్ణగా మార్చారు. 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తున్నాం. ఇదంతా ప్రతిపక్షాలకు నచ్చడం లేదన్నారు. కేంద్రం తన తప్పు తెలుసుకుని తెలంగాణ రైతన్న పండించిన యాసంగి పంటను అంతా కొనేవరకు ఈ ఉద్యమం ఆగదన్నారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే వరకు ఈ ఉద్యమం కొనసాగించాలని రైతు బిడ్డగా కోరుతున్నాను . బీజేపీ వ్యతిరేక దీక్ష మొదలైంది. ఓపిక ఉన్నంత వరకు, బీజేపీ కళ్లు తెరిచే వరకు దీనిని కొనసాగిస్తామన్నారు.కార్యక్రమంలో ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు, జెడ్పి చైర్ పర్సన్ బిందు, ఎమ్మెల్యేలు శంకర్ నాయక్,ఎమ్మెల్యే రెడ్యా నాయక్, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, రైతు బంధు జిల్లా అధ్యక్షుడు బాలాజీ నాయక్, టిఆర్ఎస్ నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం, పండ్లు పంపిణీ చేసిన బొట్ల మంజుల



**జనగామ ఏప్రిల్ 07 (ప్రజామంటలు):** బొట్ల మంజుల పుట్టినరోజు సందర్భంగా కుమారుడు ప్రవీణ్ కుమార్, కూతురు శాంతి కుమారి పేదలకు అన్నదానం, రాజరాజేశ్వరి వృద్ధాశ్రమం లో గురువారం పండ్లు పంపిణీ చేశారు. అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ రైల్వే స్టేషన్ వద్ద నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్, టీం సభ్యులు తుంగ కౌశిక్, సల్ల మహేష్ పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడాకారులకు మెట్ పల్లి ఎస్.ఐ. సహాయం



మెట్ పల్లి ఏప్రిల్ 07 (ప్రజామంటలు): మెట్ పల్లి అంబేద్కర్ స్టేడియంలో వాలీబాల్ క్రీడాకారులకు మెట్ పల్లి ఎస్ఐ, రామచంద్రం గౌడ్ నెట్టు, బాల్స్ క్రీడాకారులకు సొంత ఖర్చులతో ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ.... విద్యార్థిని విద్యార్థులు క్రీడారంగంలో ఉత్సాహంగా ఉన్నవారికి తనవంతుగా మరింత సహాయ సహకారాలు ఇస్తానని విద్యార్థులు క్రీడా రంగాన్ని రన్నింగ్, కబడ్డి, కోకో, క్రికెట్, టెన్నిస్, వాలీబాల్ అటువంటి క్రీడారంగంలో ముందుగా రావాలని చదువుతో పాటు క్రీడలు రంగంలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాలీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చెర్లపల్లి ఆనంద్ గౌడ్, ఆల్రౌండర్ గంగాధర్ ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఎస్సీ అభ్యర్థులకు శిక్షణ

జనగామ ఏప్రిల్ 07 ( ప్రజామంటలు): జనగామ జిల్లాలోని ఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులకు ఎస్ఐ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం అర్హులైన వందమంది అభ్యర్థులకు రెండు నెలలపాటు ఉచిత 3 డి ఎగ్జామినేషన్ రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఎస్ ఐ ఇంటర్మీడియట్ పాస్ అయిన అభ్యర్థులకు కానిస్టేబుల్ శిక్షణ ఇస్తామన్నారు జిల్లాలోని అర్హులైన ఎస్సీ యువత నుండి ఆన్లైన్ దరఖాస్తులు ఈనెల ఏడవ తేదీ నుండి ఆహ్వానించడం జరుగుతుందని దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 12వ తేదీ వరకు ఉంటుందన్నారు www.tsstudycircle.co.in ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చునని ఇతర వివరాలకు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జనగామ వారిని సంప్రదించవలసినదిగా సూచించారు.



ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులుగా వంగ వెంకటేష్ గౌడ్ కు నియామపత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ

## గుర్తు తెలియని పాప మృతదేహం లభ్యం



మెట్ పల్లి ఏప్రిల్ 07 ( ప్రజామంటలు): తేదీ 06.04.2022 రోజున రాజేశ్వర్ రావు పేట వద్ద ఎస్ఆర్ఎస్పి వరద కాలువలో ఒక గుర్తు తెలియని పాప మృతదేహం లభ్యమైంది. పాప వయస్సు సుమారు 12 నెలల నుండీ 18 నెలలు ఉంటుంది. పాప శరీరం పై బ్లూ కలర్ టి షర్ట్ మరియు ఎరుపు రంగు చెడ్డి కలదు. పాప యొక్క చేతులకు ఆకుపచ్చ గాజులు మరియు కాళ్ళకి రాగి కడాలు కలవు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా పాప మృతదేహం ను గుర్తుపట్టినట్లు అయితే ఎస్ఐ ఇబ్రహీంపట్నం 9440900987, సిఐ మెట్ పల్లి 9440795135 ఫోన్ నంబర్ల కు సమాచారం అందించగలరు.

## గ్రామ పంచాయతీ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

గొల్లపల్లి ఏప్రిల్ 07 (ప్రజామంటలు): తేది 07. 04.2022 జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ గొల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఇట్టి తనిఖీలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు కారోబార్ ఎం. శ్రీధర్, మహేష్ లు వసూళ్లు చేయబడిన ఇంటి పన్నులను రూపాయలు 1,97,775.00 గ్రామ పంచాయతీ ఖాతా నందు జమ చేయకుండా చేతి నిల్వ ఉంచుకోవడము జరిగిందని గుర్తించబడినది. ఇట్టి మొత్తం ను సాయంత్రం లోగా మండల పంచాయతీ అధికారి కి అప్పగించాలని లేకుంటే క్రిమినల్ కేసు నమోదు చేయించాలని మండల పంచాయతీ అధికారిని ఆదేశించడం జరిగింది. వీరి పైన తదుపరి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పి. సురేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎం. శ్రీధర్ కారోబార్ మహేష్ పాల్గొన్నారు.



## పూలే, సావిత్రిభాయి ల విగ్రహాల స్థాపన మరిచారా?



జగిత్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గాజుల నాగరాజు మాట్లాడుతూ....జగిత్యాల జిల్లా ఉమ్మడి కరింనగర్ జిల్లాలోనే అతిపెద్ద జిల్లా. అలాంటి జగిత్యాల జిల్లాలో వెనకబడిన తరగతుల, బడుగు బలహీన వర్గాలకీ చెందిన సామాజిక ఉధ్యమ వేత్త జ్యోతిరావు పూలే విగ్రహం లేక పోవడం జగిత్యాల జిల్లా వెనకబడిన వర్గాలకి ,బడుగు బలహీన వర్గాలకీ చెందిన వారికి చాలా అవమానకరం. గత నాలుగు సంవత్సరాల క్రితం సంక్షేమ మంత్రి మరియు స్తానిక జిల్లా మంత్రి ప్రస్తుత కలెక్టర్ కార్యాలయం వద్ద వున్న చౌరస్తాలో జ్యోతి బాపులే కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తా అని మాట ఇచ్చి అదేరోజు జ్యోతి బాపులే జయంతి అయిన ఏప్రిల్ 11 రోజున చౌరస్తాలో పలువురు ప్రజాప్రతినిధులు టెంకాయలు కూడా కొట్టడం జరిగినది. కాని నేటికీ నాలుగు సంవత్సరాలు కావస్తున్నా కనీసం పునాధి కూడా వేయలేదు. ఇది బీసీ కులబాంధవులు గమనించాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రస్తుత కలెక్టర్ కార్యాలయ చౌరస్తాలో వెంటనే జ్యోతీరావు పూలే కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని గాజుల నాగరాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజు, రాష్ట్ర ప్రచార కార్యధర్శి ఓరగంటి భార్గవరామ్, జిల్లా ఉపాధ్యక్షులు.పెండెం గంగాధర్, గట్ల శ్రీనివాస్, గడప చంద్రశేఖర్, గాలిపెల్లి గంగాప్రసాద్, ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు ఓరగంటి పెద్దిరాజు, జిల్లా మహిళా ప్రధాన కార్యధర్శి గంగం జలజ, బుగ్గారం మండలం మహిళా అధ్యక్షురాలు నన్నెవిజయలక్ష్మి ఎస్. ప్రతాప్ కుమార్ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే రవిశంకర్



కొడిమ్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు): కొడిమ్యాల మండల పరిషత్ సమావేశానికి చొప్పదండి శాసనసభ్యులు సుంకే రవిశంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి ఫలాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయి. ఎవరు అడగకముందే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు దేశంలో ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఎరువుల కోసం విత్తనాల కోసం లైన్లో వేచి ఉండే పరిస్థితి చెప్పులను కూడా లైన్లో పెట్టాల్సిన పరిస్థితి ఉండేది గతంలో నేడు ఆ పరిస్థితి లేదు. దళిత బంధు పథకం ద్వారా దళితులను ధనవంతులుగా మారతారు అని దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది. అలాగే అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి అభివృద్ధి సంక్షేమం టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం అని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మేనేని స్వర్ణలత, జడ్పిటిసి పునుగోటి ప్రశాంతి, ఎంపీడీవో, పద్మజ, ఎమ్మార్వో స్వర్ణ, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కృష్ణారావు, కొడిమ్యాల సింగిల్విండో చైర్మన్ రాజ నరసింగరావు, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, కో ఆప్షన్ నెంబర్ లు, అధికారులు నాయకులు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య సురమాంబదేవి విగ్రహాల ధ్వంసం కఠిన చర్యలకు డిమాండ్



జనగామ ఏప్రిల్ 07 (ప్రజామంటలు): జనగామ జిల్లా బచన్నపేట మండలం, కట్కూరు గ్రామములో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన కంఠమహేశ్వర స్వామి ఆలయంలో కాటమయ్య, సురమాంబదేవిల విగ్రహాలను ఉగాది నాడు రాత్రి గుర్తు తెలియని దుండగుల ధ్వంసం చేశారని, ప్రభుత్వం పట్టుకొని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి డిమాండ్ చేశారు. గురువారం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, జిల్లా కార్యదర్శి బాల్న్ వెంకట మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి శంకరయ్య, జిల్లా కమిటీ సభ్యులు భూమ్మీద రాజయ్య, మండల కార్యదర్శి బైరగోని వెంకటయ్య, సీనియర్ నాయకులు నల గొప్పుల బాలకిషన్, ప్రతినిధి బృందంగా బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామం లోని కల్లుగీత కార్మికులు గౌడలు కాటమయ్య ఎల్లమ్మ దేవాలయం సందర్శించారు. ధ్వంసమైన కాటమయ్య సురమాంబ మాతమ్మ విగ్రహాలను, ఎల్లమ్మ దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు ముసిని పరుశరాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌడ కుల దైవాలను ఇలవేలుపుల విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే పోలీసు ఉన్నతాధికారులు పట్టుకొని అరెస్టు చేసి నాన్బెయిలబుల్ కేసులు పెట్టి జైలుకు పంపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జనగామ జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయానికి చేరుకొని డి సి పి కార్యాలయము ధర్నా నిర్వహించి ఏసీపీ జి కృష్ణ కి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముసిని రాజు గౌడ్, ముసనీ వీరగౌడ్ లక్ష్మయ్యగౌడ్ , ముసిని వెంకటయ్యగౌడ్, యాదగిరి పాల్గొన్నారు.

## ఆచార్య ఎన్జీ రంగా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నూతన వరి వంగడాల ప్రదర్శన

**పాల్గొన్న ములుకనూర్ సహకార సంఘ వ్యవసాయ అధికారులు**





భీమదేవరపల్లి ఏప్రిల్ 07 (ప్రజామంటలు): రోగనిరోధక శక్తిని తట్టుకునే నూతన వరి వంగడాలను పరిశీలించేందుకు ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ నుండి ముగ్గురు వ్యవసాయ అధికారులు ఆంధ్రప్రదేశ్ లోని మారుటేరు వెళ్లారు. వ్యవసాయ అధికారులు సంగ. శ్రీనివాస్, బి. స్వామీరావు మరియు యం. అచ్యుత్ రెడ్డిలు ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లా, మారుటేరులోని రీజినల్ అగ్రికల్చర్ రీసర్చ్ స్టేషన్ ను సందర్శించారు. ఇందులో భాగంగా కొత్త వరి వంగడాలను మరియు రోగనిరోధక శక్తిని తట్టుకునే వంగడాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమములో ఆచార్య ఎన్ జి రంగా వైస్ ఛాన్సలర్ డా. ఎ. విష్ణువర్ధన్ రెడ్డిని కలిశారు. దాదాపు దేశ నలుమూలల నుండి 500 ల కంపెనీ ప్రతినిధులు మరియు తెలంగాణ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం చేస్తున్న సర్పంచ్ భర్త పంచాయతీ రాజ్ అధికారికి వినతి పత్రం



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 07 (ప్రజామంటలు): ఇబ్రహీంపట్నం మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో ఎఫ్ఎఫ్ఎల్, ఎస్ఎఫ్ఎల్, గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ యను ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మాణం జరుగుతున్న డ్రైనేజ్, మరియు స్లాబ్ కల్వర్టులు, వీధి దీపాలు (ఫ్లాడు లైట్) లు, కాంక్రీట్ రోడ్లు నాణ్యత లోపంతో నిర్మాణం జరుగుతున్నందున, పరీక్షలు నిర్వహించి ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని,గ్రామ సర్పంచ్ భర్త కాంట్రాక్టర్ అవతారమెత్తి నాణ్యత లోపంతో కాంక్రీట్ రోడ్లు నిర్మిస్తున్నారు, వీరికి పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులు ఏఈఈ, డిఈఈ, సర్పంచ్ మరియు సర్పంచ్ భర్త ఒకటై తక్కువ చేసిన పనిని ఎక్కువగా రికార్డులు చేయడం, నాణ్యత లేని ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేసి అధిక ధర రికార్డులు చేస్తున్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన ఏసాలు గంగారెడ్డి, కాటా దశరథం, కంతి రమేష్, చిట్యాల రాజేందర్ బద్దీ రాములు, కలల ప్రవీణ్ పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ అధికారికి పై విషయములు గూర్చి వినతి పత్రం ఇచ్చామని తెలిపారు.

## జనగామలో భారీగా బిజెపిలో చేరిన యువత



జనగామ ఏప్రిల్ 07 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్రంలో టి.ఆర్.ఎస్ పాలనకు చరమగీతం పాడి బిజెపి కి అధికారంలోకి రావడం ఖాయమని జనగామ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కృష్ణ కళా మందిర్ చౌరస్తా లో గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ అన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దశమంత రెడ్డి మాట్లాడుతూ యువత అంతా బిజెపి పైపు అకర్షింపబడుతున్నారని అన్నారు. దేశం కోసం మోడి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు వస్తున్నాయని అన్నారు. యువతరం కు దిశా నిర్దేశం చేసే క్రమంలో బిజెపి ముందున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దోజు జగదీష్, బూడిద అనిల్, చింతకింది సాయి, శంకర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో యువతను ప్రోత్సాహించాలి సర్పంచ్ రమేష్



తిమ్మాపూర్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు): తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్ గ్రామ "ఎన్ స్టార్" క్రికెట్ టీమ్ కి జెర్సీలు అందజేసిన టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ రావుల రమేష్. అనంతరం సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ.... యువత పెద్ద సంఖ్యలో క్రీడా కార్యక్రమంలో పాల్గొనాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని దోహదపడుతాయని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ను ఎన్ స్టార్ క్రికెట్ టీమ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టీం అజహరుద్దీన్, శ్రీను, జోష్ణ, అనిల్, సోహెల్, మోషీ, కళ్యాణ్, ప్రశాంత్, రంజిత్, మహేష్, శ్రీనాథ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ 2022 ఆన్ లైన్ గ్రేడింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన కమీషనర్



జగిత్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు): జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్వరూపరాణి ఆధ్వర్యంలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు స్వచ్ఛ సర్వేక్షణ 2022 ఆన్ లైన్ మొబైల్ గ్రేడింగ్ ఓటింగ్ మీద అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం వారు ప్రతి పట్టణానికి నిర్వహించేటటివంటి స్వచ్ఛ సర్వేక్షన్ 2022 సిటిజెన్స్ ఫీడ్ బ్యాక్ ఆన్ లైన్ మొబైల్ గ్రేడింగ్ లో విద్యార్థులు పాల్గొనాలని ఓట్ వేయాలని అలాగే తమ వారికి కూడా ఆన్ లైన్ గ్రేడింగ్ ఓట్ చేసే విధానం గురించి వివరించి జగిత్యాల మున్సిపాలిటీనీ ఉత్తమ స్థానంలో నిలుపాలని మరియు చెత్తను ఎలా వేరుచేసి తడి, పొడి వినియోగించుకోవడం గురించి ప్లాస్టిక్ ను నిర్మూలించి మన చుట్టూ వున్న పరిసరాల పరిశుభ్రత పరిరక్షణలో విద్యార్థుల పాత్రను వివరించారు.

## రైతుల నిరసన దీక్ష సక్సెస్




జనగామ ఏప్రిల్ 07 (ప్రజామంటలు): జనగామ జిల్లాలోని చౌరస్తా ఆవరణలో తెలంగాణలో పండిన వరి ధాన్యాన్ని కొనుగోలు విషయంలో కేంద్రంలో ఉన్న బిజెపి సర్కారు తీరుకు నిరసనగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రైతుల నిరసన దీక్ష సక్సెస్ అయింది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చ్కెర్మన్ ఎడవెలి క్రిష్ణ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు రమణ రెడ్డి కి, మున్సిపల్ చ్కెర్మన్, మార్కెట్ కమిటీ చ్కెర్మన్లకు, జిల్లా జెడ్పీటీసీలకు, ఎంపిపిలకు, పిఎసిఎస్ చైర్మన్ లు, జిల్లా ప్రజాప్రతినిధులకు, మండల పార్టీ అధ్యక్షులకు, గ్రామ శాఖ అధ్యక్షులుకు, పార్టీ నాయకులకు, రైతు బంధు కోఆర్డినేటర్లుకు, పార్టీ కార్యకర్తలకు, మహిళా నాయకురాల్లు, యువజన నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చారు.

## ప్రమాదం జరిగితే ఎవరు బాద్యులు?



రాయికల్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు): మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గంగపుత్ర ఏరియాలో ఇండ్లపై నుండి 11 కేవీ వైర్లు వెళ్లడం జరిగింది. దీనిపై గతంలో అధికారులకు సమాచారం ఇవ్వడంతో తగ్గిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు తొలగించక పోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నారు. చిన్న పిల్లలు ఇంటి పైన కి వెళ్తే అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాద్యులు అని వార్డు మెంబెర్ ఏలేటి జలంధర్ రెడ్డి అన్నారు. ఇప్పటికైనా వైర్లను తొలగించాలని ఏలేటి జలంధర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం



రాయికల్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు): రాయికల్ మండలంలోని జగన్నాథ్పూర్ గ్రామంలోక్షయవ్యాధి లక్షణాలు గల అనుమానితులలో సత్వరమే క్షయవ్యాధి నిర్ధారణ గావించుటకు క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 17 మంది అనుమానితుల తెమడ నమూనాలను సేకరించి సిబినాట్ పరీక్షల కొరకై జిల్లా ఆసుపత్రి జగిత్యాలకు పంపించారు మండల వైద్యాధికారి డా. ప్రవీణ్ చంద్ర పర్యవేక్షకులు తిరుమల శ్రీధర్, లాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్ కుమార్, టి.బి. రీచ్ జి. నవకుమార్, ఏఎన్ఎం కె. పుష్పలత మరియు ఆశా కార్యకర్త సింధూజ పాల్గొన్నారు.

## ప్రయివేటు వాహనాలకు ఏర్పాటు చేసుకున్న సైరన్లను తొలగించాలి

**పోలీస్ కమిషనర్ వి. సత్యనారాయణ**



కరీంనగర్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు): వివిధ రకాల ప్రైవేటు వాహనాలకు ఎలాంటి అనుమతులు లేకుండా అత్యవసర సేవల సందర్భంగా వినియోగించే సైరళ్లను ఏర్పాటు చేసిన వాహనదారులు ఈనెల 10 లోపు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ అన్నారు. సైరన్లను తొలగించని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల ప్రైవేటు వాహనాలకు అత్యవసర సేవల సందర్భంగా వినియోగించే సైరన్లను చట్ట విరుద్ధంగా ఏర్పాటు చేసి వినియోగిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, సదరు వాహనదారులు వెంటనే తొలగించారని తెలిపారు. ఈ నెల 11 నుండి కమిషనరేట్ వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ లను నిర్వహించి చట్ట విరుద్ధంగా సైరన్లను ఏర్పాటు చేయబడిన వాహనాలను సీజ్ చేయడంతో పాటు సదరు వాహనదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన టీమ్ జేఎస్ఆర్ సభ్యులు




ఎల్కతుర్తి/ భీమదేవరపల్లి ఏప్రిల్ 07 (ప్రజామంటలు): హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి గ్రామంలో ఇటీవల మరణించిన బొజ్జ నర్సయ్య, భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ఇటీవల మరణించిన ముక్కు ఐలమ్మ కుటుంబ సభ్యులను వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు టీమ్ జేఎస్ఆర్ సభ్యులు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 50 కేజి ల చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు టీమ్ జేఎస్ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చేర్మెన్ గా ముడారపు గంగారెడ్డి



రుద్రంగి ఏప్రిల్ 07 (ప్రజామంటలు): రుద్రంగి మండలం మానాల గ్రామంలోని శ్రీ భావని శంభులింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చేర్మెన్ గా ముడారపు గంగారెడ్డి, వైస్ చైర్మన్ లు గా తాటికొండ శ్రీనివాస్, నాంచారి రాజేందర్ లు గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ భావని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీని ఏర్పాటు చేసి నూతన కమిటి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆలయాలకు సేవకులుగా వుంటు అభివృద్ధికి పాటు పడతామని తెలిపారు. ఈ సందర్భంగా వారిని గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రతి రైతు ఇంటిపై నల్ల జెండాలను ఎగురవేయాలి



జనగాం ఏప్రిల్ 07 (ప్రజామంటలు): టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ గారి పిలుపు మేరకు, తెలంగాణ రైతులు పండించిన యాసంగి వరి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ, టీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రేపు జనగామ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి రైతు ఇంటిపై నల్ల జెండాలను ఎగురవేసి అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చెయ్యాలి అని జనగామ జిల్లా ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి పిలుపు నిచ్చారు.

## 'జగదీశ్వర్ శ్వేత'ల వివాహ వార్షికోత్సవం

**నిత్యావసర సరుకుల పంపిణి**



రాయికల్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు): రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని ఐదు అత్యంత నిరుపేద కుటుంబలకు సామాజిక సేవకులు కడకుంట్ల జగదీశ్వర్ శ్వేత దంపతులు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా నిత్యావసర సరుకులు బియ్యం, పప్పు నూనెలు కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్ కరోనా కాలంలో వేలాది పేదలకు నిత్యావసర సరుకులు అందజేసిన కడకుంట్ల జగదీశ్వర్ శ్వేత దంపతుల సేవ అభినందనీయం అని అన్నారు. అనంతరం జగదీశ్వర్ మాట్లాడుతూ.... కష్టకాలంలో పేదవారికి అండగా ఉండాలని లక్ష్యంతో నిత్యావసర సరకులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వేడుకల పేరున వేలాది రూపాయలు వృధా చేసే బదులు నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తే వారి జీవితాలు నిలబడతాయని, ఆ దిశగా అందరూ ఆలోచించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోమండల వైస్ ఎంపిపి మహేశ్వర్ రావు, భూపతి పూర్ ఉప సర్పంచ్ అన్న వేణి వేణు, చైర్మన్ ఏనుగు మత్యం రెడ్డి, నాయకులు మహేందర్ గౌడ్, ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, చింతకుంట సాయికుమార్, కళ్లెం శ్రీనివాస్, చెలిమేల మల్లేశం, సయ్యద్ రసూల్, బొమ్మకంటి నాగరాజ్, అనుపురం లింబ్రది గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



హనుమకొండ ఏప్రిల్ 07 (ప్రజామంటలు): ఇంటర్మీడియట్ అధికారి గోపాల్ నాయక్ మరియు హరిలాల్ పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మరియు అనుమతి లేని కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్ హనుమంత్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ మాట్లాడుతూ%్ా%. నగరంలో అనేక ప్రైవేటు కళాశాలలు విచ్చలవిడిగా ప్రవేశాలు చేస్తున్న వాటిపై ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అలాగే అనుమతి రాకముందు జూనియర్ కళాశాల పేరుతో బన్సల, కెరీర్ పాయింట్, గ్రావిటీ, అవినాష్, చెందిన యజమాన్యాలు పేర్లతో అడ్మిషన్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాధికారి తమకు నచ్చిన విధంగా పని చేస్తున్నాడని దీనివలన విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతం లో అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేకమంది విద్యార్థులకు హాల్ టికెట్స్ రాక విద్యా సంవత్సరం కోల్పోయారని ఇప్పుడు అధికారులు కూడా అదే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థులకు అన్యాయం చేయడానికి కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు. అధికారులు విద్యార్థుల కోసం పని చేస్తున్నారా లేదా యజమాని కోసం పని చేస్తున్నారని ప్రశ్నించారు. కలెక్టర్ వెంటనే దీనిపై స్పందించి సమగ్ర విచారణ జరిపి వారిని తొలగించాలని కోరారు. అలాగే అనుమతులు లేకుండా ప్రవేశాలు నిర్వహించిన అవినాష్, గ్రావిటీ, కెరీర్ పాయింట్, బన్సల, ఇతర కళాశాలల పై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు వాటికి అనుమతులు ఇవ్వదని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ స్పందిస్తూ వాటిపై విచారణకు ఆదేశించారు. కలెక్టర్ వెంటనే స్పందించినందుకు వారికి జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో లక్ష్మణ్ అజయ్, వెంకట్ పాల్గొన్నారు.

## కొండగట్టులో చిన్న జయంతికి ఏర్పాట్లు

**కొత్త కోనేరు పక్కన తలనీలాలు**



మల్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు): కొండగట్టులో హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలకు మరో పది రోజులే మిగిలి ఉన్నాయి. ఈనెల 16న జయంతి నిర్వహించనున్న జయంతికి ఐదు రోజుల ముందే నుంచే ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఓవైపు ఎండ తీవ్రత పెరిగినా ఉత్సవాలు సమీపిస్తున్నా ఇప్పటి వరకు ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్ల నిర్మాణం పూర్తి కాలేదు. కొత్త కోనేరులో నీటిని నింపారు. కల్యాణకట్ట భవనంలో దీక్షాపరుల మాల విరమణకు ఏర్పాట్లు చేయనుండటంతో తలనీలాలు సమర్పించుకోవడానికి కోనేరు పక్కన తడికల పందిళ్లు నిర్మిస్తున్నట్లు ఆలయ అధికారులు వివరించారు. రూ.35 లక్షలతో చేపట్టిన డార్మిటరీ షెడ్డు ఫ్లోరింగు మినహా పూర్తయింది. ఆలయానికి ఉత్తరం వైపు గల పాత డార్మిటరీ షెడ్డులో ఫ్లోరింగు శిథిలమైనా అధికారులు మరమ్మతు చేయించలేదు. పెరుగుతున్న రద్దీ జయంతి ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో దీక్షాపరుల రద్దీ పెరుగుతోంది. వివిధ జిల్లాల నుంచి పలువురు దీక్షాపరులు కాలినడకన కొండగట్టుకు చేరుకుని మాల విరమణ చేస్తూ స్వామివారిని దర్శించుకుని వెళ్తున్నారు. శ్రీరామనవమి నుంచే కొండ పైన బందోబస్తు ఈనెల 10న శ్రీరామనవమి సందర్భంగా భక్తుల అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున 200 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు సీఐ రమణమూర్తి తెలిపారు. ఇందుకోసం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వివరించారు. ఉత్సవాల సమయంలో భక్తుల తోపులాట జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేయడానికి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దాదాపు 500 మందికిపైగా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, రోగులకు పండ్ల పంపిణీ



జగిత్యాల ఏప్రిల్ 07 (ప్రజామంటలు): లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వినీల్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం ప్రభాకర్, ఉపాధ్యక్షులు బిరుదుల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, సీనియర్ ఈసీ మెంబర్ సుబ్రహ్మణ్యం, జాయింట్ సెక్రెటరీ అనుమల్ల కృష్ణ హరి, ప్రవీణ్, కల్చరల్ సెక్రటరీ రాజేష్ ప్రవీణ్, ఏరియా ఆసుపత్రి సూపరేండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళనలు.. అరెస్టులు

హైదరాబాద్: పెరిగిన విద్యుత్, పెట్రోల్, గ్యాస్ ధరలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళన కార్యక్రమం గురువారం ఉద్రిక్తతలకు దారి తీసింది. పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ సౌధ, సివిల్ సప్లయిస్ భవన్ ముట్టడికి టీపీసీసీ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఉదయం నుంచి హైడ్రామా నడిచింది. ముట్టడిని భగ్నం చేసేందుకు పోలీసులు ప్రయత్నించడం, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క,పాటు వీహెచ్, దాసోజు శ్రావణ్, షబ్బీర్ అలీ, మల్‌రెడ్డి రంగారెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎంఆర్‌జీ వినోద్‌రెడ్డి తదితరుల హౌస్ అరెస్టుతో వాతావరణం వేడెక్కింది. తర్వాత శాంతియుత ఆందోళనలకు అనుమతినివ్వడం, నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి ర్యాలీగా విద్యుత్ సౌధకు బయల్దేరిన నేతలను పోలీసులు అడ్డుకోవడం, వారు బారి కేడ్లు దూకి చొచ్చుకురావడంతో విద్యుత్ సౌధ ముందు కాంగ్రెస్ నేతలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత నెలకొంది. ఖైరతాబాద్ వైపు వెళ్లే ఫ్లైఓవర్ వద్ద పోలీసులు బారికేడ్లను అడ్డుపెట్టడంతో కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట, వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో తలపాగా చుట్టిన రేవంత్.. యూత్ కాంగ్రెస్ నేత అనిల్‌కుమార్‌తో కలిసి బారికేడ్లపై నిల్చుని కార్యకర్తలందరూ ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. దీంతో నినాదాలు చేస్తూ ఫ్లైఓవర్ మీదుగా విద్యుత్ సౌధ వద్దకు చేరుకున్నారు.

విద్యుత్ సౌధ వద్ద బైఠాయింపు

విద్యుత్ సౌధ వద్ద కాంగ్రెస్ నేతలను అడ్డుకునేందుకు పోలీసులు మళ్లీ యత్నించారు. దీంతో నేతలందరూ రోడ్డుపై బైఠాయించారు. అప్పుడు కూడా కార్యకర్తలు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు నేతృత్వంలో పలువురు మహిళా నాయకురాళ్లు కూడా విద్యుత్ సౌధ ముట్టడికి యత్నించారు.

ఈ సందర్భంగా తోపులాటలో మహిళా నేత విద్యారెడ్డి సొమ్మసిల్లి పడిపోవడంతో చికిత్స కోసం నిమ్స్‌కు తరలించారు. తీవ్ర వాగ్వాదం అనంతరం 10 మంది నేతలను విద్యుత్ సౌధలోకి అనుమతించారు. దీంతో రేవంత్, భట్టి తదితర నేతలు ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావును కలిసి విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరారు.

తెలంగాణ విద్యుత్ సంస్థలకు రూ.10 వేల కోట్లకు పైగా బకాయి పడిన రాష్ట్ర ప్రభుత్వం..ఆ బకాయి లు చెల్లించకుండా పేదలపై భారం మోపేందుకు ప్రయత్నిస్తోందని రేవంత్ విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీలపై కోర్టును ఆశ్రయిస్తామని, న్యాయనిపుణులతో చర్చించి తమ భవిష్యత్ కార్యాచరణను వెల్లడిస్తామని మీడియాకు చెప్పారు.

కాంగ్రెస్ నేతలు జీవన్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, మధుయాష్కీగౌడ్, మహేశ్వర్‌రెడ్డి, మల్లు రవి, అంజన్‌కుమార్ యాద వ్, అన్వేష్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, బల్మూరి వెంకట్, శివసేనారెడ్డి, ఫిరోజ్‌ఖాన్, మెట్టు సాయికుమార్, మానవతారాయ్ ఆందోళనలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజయ్య ను పరామర్శించిన మంత్రి మరియు ఎమ్మెల్యేలు



స్టేషన్ ఘణపూర్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు): నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే గారి స్వగృహం నందు స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాతృమూర్తి తాటికొండ లక్ష్మీ ఇటీవల స్వర్గస్తురాలైన సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఎమ్మెల్యే డా. టి రాజయ్య, స్థానిక సర్పంచ్ సురేష్ కుమార్ మరియు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మరియు జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ తెరాస జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి.



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నార్మల్ ప్రసవాలు అధికంగా చేసిన జగిత్యాల జిల్లా ఆసుపత్రి స్త్రీల వైద్య నిపుణులు 'డాక్టర్ వొద్నాల రజిత' కు వైద్య సేవా పురస్కారాన్ని అందజేసిన రాష్ట్ర వైద్య శాఖమంత్రి టి. హరీష్ రావు.

## ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

కథలాపూర్ ఏప్రిల్ 07 (ప్రజామంటలు): పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, ప్రతీ ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని డాక్టర్ భార్గవి సత్యవతి, చంద్రశేఖర్ లు ప్రజలకు సూచించారు. గురువారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా హాస్పిటల్ లో పేషెంట్లకు సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. డాక్టర్ భార్గవి సత్యవతి, చంద్రశేఖర్ లు అవగాహనా కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఆరో గ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మారుతున్న జీవన శైలిలో సరైన సమయానికి నిద్ర లేవకపోవడం, సరైన సమయంలో భోజనం చేయకపోవడం, వ్యాయామం చేయకపోవడం అనేవి మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయనన్నారు. వ్యాయామం చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. గర్భిణీలు ముఖ్యంగా పోషకాహారాలు విటమిన్లు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. మనిషికి ఆరోగ్యానికి మించిన ఆస్తి మరేమీలేదన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మహేష్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా జనగామ జిల్లా అల్లు అర్జున్ ఆర్మీ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ బబ్లూ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించి 100 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాన్స్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సంపత్ రాజ్, వార్డ్ నెంబర్లు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సర్పంచ్



రుద్రంగి ఏప్రిల్ 07 (ప్రజామంటలు): రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో గ్రామంలో పేరుకుపోయిన సమస్యల పట్ల అధికారులకు విన్నవించుకున్న గ్రామ సర్పంచ్ తర్రే ప్రభలత గత 30 సంవత్సరాల నుండి 30 పడకల ఆసుపత్రి కడతామని చెప్పి హామీలు ఇచ్చి ఆస్పత్రికి ముగ్గు కూడా పొయ్యకపోవడం చాలా బాధాకరం, చిరకాల కోరికైనటువంటి ఆస్పత్రిని నిర్మాణం చేపడితే ప్రజల ఆరోగ్యం పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ముప్పై పడకల ఆసుపత్రి ప్రారంభించాలని కోరడం జరిగింది. అదేవిధంగా ఎలక్షన్ టైం లో 57 ఏళ్ల పెన్షన్ ఇస్తామని చెప్పి అర్హులైన వారికి కూడా ఇంతవరకు పెన్షన్లు ఇవ్వకుండా వితంతు పెన్షన్ గాని, వృద్ధాప్య పెన్షన్ బీడీ పెన్షన్ గాని, 130 మంది అర్హులు ఉన్నారు. రుద్రంగి గ్రామంలో గ్రామంలో మూడు సంవత్సరాల నుండి నాన్నుడి తప్ప ఏ ఒక్కరికి పెన్షన్ ఇచ్చిన దాఖలాలు లేవు అదేవిధంగా చెప్పుకుంటూపోతే గతంలో ఉన్న ప్రభుత్వాలు ఇల్లు కట్టుకుంటే ఇల్లు 50,000 లేదా లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించేవి ఇందిరమ్మ కాలనీ కట్టించినవి కానీ ఇప్పుడున్న ప్రభుత్వం ఏడు సంవత్సరాల నుంచి ఏ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా కాలయాపన చేయడం తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని అదేవిధంగా ఈ గ్రామంలో ఇప్పుడున్న పంటకు మిషన్ కాకతీయ ద్వారా నీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరడం జరిగింది.



సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన పట్టణ హనుమాన్ వాడ కి చెందిన పి రాజు రూ. 30,000, మౌనిక రూ. 36, 000 విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.



# 'సర్కారు వారి పాట' న్యూ అప్‌డేట్, అదిరిపోయిన మహేష్ మాస్ లుక్




ఉగాది పండగ సందర్భంగా మహేశ్‌బాబు ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే అప్‌డేట్ ఇచ్చింది 'సర్కారు వారి పాట' మూవీ టీం. తాజాగా ఈ మూవీలోని మహేశ్ న్యూలుక్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా మేకర్స్ 'ఈ న్యూయర్‌కు మాస్ కొత్త నిర్వచనం' అంటూ మహేశ్ మాస్ లుక్‌ను పంచుకున్నారు. ఇది విడుదలైన కొద్ది క్షణాల్లోనే వైరల్‌గా మారింది. ఈ పోస్టర్‌లో మహేశ్‌ను చూస్తుంటే.. విలన్‌ను ఇరగదీసేందుకు రెడీ అవుతున్నట్టుగా ఉంది. ఈ మాస్‌లుక్ చూసి మహేశ్ ఫ్యాన్స్ మురిసిపోతున్నారు.కాగా పరశురామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కీర్తి సురేశ్ హీరోయిన్‌గా నటిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్, జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్, 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌లపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రం మే 12న విడుదలకు సిద్ధమవుతోంది. ఇందులో మహేశ్ బ్యాంకు ఉద్యోగిగా కనిపించనున్నాడు.

## భాగ్యలక్ష్మి దృష్టి తెలుగు పరిశ్రమపైనే..!

బ్యాక్ టు బ్యాక్ హిట్లతో శ్రుతి హాసన్ మాంచి జోష్ మీద ఉంది. కంబ్యాక్ లో అదరగొట్టి వరుసగా క్రేజీ సినిమాల్లో నటిస్తోంది. లవ్ బ్రేకప్ అనంతరం డిప్రెషన్ నుంచి బయటపడిన శృతి గతేదాది క్రాక్ తో టాలీవుడ్కి తిరిగి వచ్చింది. తరువాత వకీల్ సాబ్ లో కనిపించింది. రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్స్ గా నిలిచాయి.

శ్రుతి ప్రాజెక్టులను పరిశీలిస్తే.. ప్రభాస్ తో కలిసి సలార్.. నందమూరి బాలకృష్ణతో ఎన్.బీ.కే 107 .. మెగాస్టార్ చిరంజీవి 154లో నటిస్తోంది. ఆమె మరికొన్ని భారీ బడ్జెట్ తెలుగు చిత్రాల కోసం కూడా చర్చలు జరుపుతోంది. టాలీవుడ్ లో బిజీగా ఉన్నా కానీ ఎందుకనో హిందీ తమిళ భాషల్లో పెద్దగా ఆఫర్లు రావడం లేదు. రీఎంట్రీలో శృతి హిందీ వెబ్ సిరీస్ లు చేస్తోంది. ఒక తమిళ చిత్రంలో నటించింది. ఆ రెండు పరిశ్రమలు శ్రుతికి పెద్దగా కలిసి రాలేదు. అందుకే తెలుగు సినీపరిశ్రమను విడిచిపెట్టడం లేదు. ఇటీవల తెలుగు చిత్రాలపైనే దృష్టి పెట్టడానికి కారణం అదేనా? అంటూ చర్చ సాగుతోంది. ఇక కమల్ హాసన్ అంటే తెలుగు సినీపరిశ్రమకు ఎంతో గౌరవం. దాని దృష్ట్యా కూడా మన మేకర్స్ శ్రుతిని ఎంకరేజ్ చేస్తున్నారని భావించాల్సి ఉంటుంది. సినిమాలతో పాటు మరో వైపు గోథిక్ మేకప్ విధానాలకు ప్రచారం చేస్తున్న శ్రుతి వరుస ఫోటోషూట్లతో మంటలు పుట్టిస్తున్న సంగతి తెలిసినదే.

## 'నచ్చింది గర్ల్ ఫ్రెండూ' అంటున్న ఉదయ్ శంకర్

గురు పవన్ దర్శకత్వంలో యంగ్ హీరో ఉదయ్ కిరణ్ ఓ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ మూవీలో జెన్నీ హీరోయిన్‌గా నటిస్తుండగా, మధునందన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. శ్రీరామ్ ఆర్ట్స్ బ్యానర్ పై అట్లూరి ఆర్ సౌజన్య సమర్పణలో.. అట్లూరి నారాయణ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఈ మూవీ టైటిల్‌ని రివీల్ చేసింది చిత్రబృందం. కమర్షియల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి 'నచ్చింది గర్ల్ ఫ్రెండూ'అనే టైటిల్‌ని ఖరారు చేస్తూ ఓ పోస్టర్‌ని వదిలారు.దఅందులో హీరోయిన్ కు రోజ్ ఫ్లవర్ ఇస్తూ లవ్ ప్రపోజ్ చేస్తున్న హీరోని వద్దని వారిస్తున్నాడు అతని స్నేహితుడు. ఈ పోస్టర్ తో హీరో క్యారెక్టరైజేషన్ ఏంటనే ఆసక్తి కలుగుతోంది. సీనియర్ హీరో సుమన్, పృధ్వీరాజ్ , శ్రీకాంత్ అయ్యాంగార్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం రెగ్యులర్ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమాలో అందమైన ప్రేమకథ చుట్టూ జరిగే థ్రిల్లింగ్ అంశాలను చాలా కమర్షియల్ వేలో చూపించబోతున్నారు.



## నేను చేయాల్సిన సినిమా.. నా తమ్ముడు చేస్తున్నాడు: చిరంజీవి



మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న లేటెస్ట్ మూవీ "టైగర్ నాగేశ్వరరావు". ఇది రవితేజకు ఫస్ట్ పాన్ ఇండియా మూవీ. స్టూవర్ట్ పురంలో పేరుమోసిన గజదొంగ టైగర్ నాగేశ్వరరావు జీవితాన్ని ఆధారంగా వంశీ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఉగాది సందర్భంగా శనివారం హైదరాబాద్ లోని నోవాటల్ లో గ్రాండ్ గా లాంచ్ చేశారు. దీనికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి హీరోహీరోయిన్లపై క్లాప్ కొట్టి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిరు మాట్లాడుతూ పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు..'టైగర్ నాగేశ్వరరావు' తాను చేయాల్సిన సినిమా అని.. కరోనాకు ముందే దర్శకుడు ఈ కథ చెప్పాడని.. అందులో ఇప్పుడు రవితేజ నటిస్తున్నాడని పేర్కొన్నారు. "పాండమిక్ కు ముందు స్టూవర్టుపురానికి సంబంధించిన టైగర్ నాగేశ్వరరావు కథను దర్శకుడు వంశీ నాకే వినిపించాడు. చాలా బాగుంది. అన్ని రకాల కమర్షియల్ ఎలిమెంట్స్ తో పాటుగా మంచి క్యారెక్టరైజేషన్ ఉంది. కానీ ఏదో కుదరక నేను చేయలేదు. చాలా మంచిదైంది. ఎందుకంటే ఇది రవితేజకు సరిగ్గా సరిపోతుంది" అని చిరంజీవి తెలిపారు. 'టైగర్ నాగేశ్వరరావు గురించి నేను చాలా చిన్నప్పుడే విన్నాను. చీరాల పేరాలలో మా నాన్నగారు ఉద్యోగం చేస్తున్నప్పుడు పక్కనే ఉండే స్టూవరురంలోని ప్రజలు అతడిని గురించి హీరోయిక్ గా చెప్తుండేవారు. ఒక దొంగని ఎందుకు హీరోలా కొనియాడుతున్నారనే విషయాన్ని మా నాన్న అక్కడి వారిని అడిగి తెలుసుకుని.. ఇంటికి వచ్చాక మాకు కథలుగా చెప్పేవారు" "అతని కథేంటి.. హీరోయిజం ఏంటి.. ఒక రాబిన్ హుడ్ లాగా ఎలా ఉండేవాడు అనే విషయాలను నాన్న చెప్తూ ఉంటే నేను వింటూ ఉండేవాడిని. ఇన్నాళ్ల తర్వాత వంశీ టైగర్ నాగేశ్వరరావు మీద చక్కని కమర్షియల్ కథగా తీర్చిదిద్ది.. ఈరోజు నా తమ్ముడు రవితేజతో చేయడం అన్నది నాకు చాలా ఆనందంగా ఉంది. ఇది శుభప్రదం." అని చిరు చెప్పుకొచ్చారు. కాగా 70వ దశకంలో దక్షిణ భారతదేశంలో పోలీసులకు ముచ్చెమటలు పట్టించిన మోస్ట్ వాంటెడ్ దొంగ నాగేశ్వరరావు. 'టైగర్' అనే పేరుతో ప్రసిద్ధి చెందాడు. పోలీసుల నుంచి జైలు నుండి చాకచక్యంగా తప్పించుకోవడంలో ఆరితేరిన వాడతను. 1987లో చెన్నై జైలు నుంచి తప్పించుకున్న నాగేశ్వరరావును పోలీసులు కాల్చి చంపారు. స్టువర్టుపురంలోని అతని ఇంటి ప్రధాన తలుపు వద్ద నాగేశ్వరరావు ఫోటో ఇప్పటికీ వేలాడుతూ ఉంటుందని సమాచారం. రాబిన్ హుడ్ తరహాలో కొనియాడబడిన గజ దొంగ జీవితంలోని సంఘటన ఆధారంగా ఇప్పుడు "టైగర్ నాగేశ్వరరావు" సినిమా రూపొందుతోంది. ఇందులో రవితేజ సరసన నుపూర్ సనన్ – గాయత్రి భరధ్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రేణు దేశాయ్ ఇందులో కీలక పాత్రలో కనిపించబోతోంది. చాలా కాలం క్రితమే నటనకు దూరమైన ఆమెకు ఇది కమ్ బ్యాక్ మూవీ. వంశీ చెప్పిన కథ నచ్చడంతో టెంప్ట్ అయి నటించాడని అంగీకరించానని రేణూ చెబుతోంది. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలో అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పై నిర్మాత అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తుండగా.. మధే సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. తెలుగు హిందీ తమిళ కన్నడ మలయాళ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. ఏప్రిల్ నెలలోనే 'టైగర్..' మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

## కృతి శెట్టి నో చెప్పిన ప్రాజెక్ట్‌కు 'మహానటి' గ్రీన్ సిగ్నల్

యంగ్ హీరో శర్వానంద్‌ను వరస ఫ్లాప్‌లు వెంటాడుతున్నాయి. ఇటీవల అతడు నటించిన ఆడవాళ్లు మీకు జోహార్లు ఎన్నో అంచాల మధ్య విడుదలై డిజాస్టర్‌గా నిలిచింది. ఇందులో శర్వానంద్‌కు జోడిగా రష్మిక నటించగా.. అలనాటి తారలు, సీనియన్ హీరోయిన్లు రాధిక శరత్ కుమార్, ఖుష్బూ సుందర్, ఊర్వశిలు ప్రధాన పాత్రల్లో కనిపించప్పటికీ ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో ఈసారి ఎలాగైన హిట్ కొట్టాలని తదుపరి చిత్రం కోసం దర్శకుడు కృష్ణ చైతన్యతో జతకట్టాడు శర్వానంద్.విభిన్నమైన కాన్సెప్ట్‌తో శర్వా కోసం ఈ కథను సిద్ధం చేశాడు కృష్ణ చైతన్య. ఇక ఈ మూవీలో హీరోయిన్ కోసం తొలుత చిత్రం బృందం కృతిశెట్టిని సంప్రదించగా తను నో చెప్పినట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఇందులో హీరోయిన్ తల్లి పాత్ర పోషించాల్సి ఉంది. దీంతో కెరీర్ ప్రారంభంలోనే తాను మదర్ క్యారెక్టర్స్ చేయనని చెప్పినట్లు మరోవైపు గుసగుసలు వినిపిస్తున్నారు. దీంతో ఈ క్యారెక్టర్ కోసం కీర్తిసురేశ్‌ను అడగ్గా.. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. చివరకు ఈ మూవీలో కీర్తిని హీరోయిన్‌గా ఫైనల్ అయినట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.




## స్టైలిష్ పోలీస్ లుక్‌లో అదుర్స్ అనిపిస్తున్న రామ్

స్టైలిష్ పోలీస్ లుక్‌లో అదుర్స్ అనిపిస్తున్నాడు యంగ్ హీరో రామ్ పోతినేని. ఆయన హీరోగా,కృతిశెట్టి హీరోయిన్‌గా లింగుస్వామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ది వారియర్'. తెలుగు, తమిళ భాషలో ఈ మూవీ తెరకెక్కుతుంది.పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై ప్రొడక్షన్ నెం. 6గా శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తాజాగా ఈ చిత్రం నుంచి రామ్ కొత్త లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం. ఈ మూవీలో రామ్ పవర్‌ఫుల్ పోలీసులుగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల విడుదలైన ఫస్టలుక్‌లో రామ్..షార్ట్ హెయిర్ కట్, మీసాలు, కళ్ళలో ఇంటెన్స్‌తో రామ్ కొత్తగా కనిపించారు.

ఇక ఉగాదికి మాత్రం స్టైలిష్ లుక్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. పోలీస్ యూనిఫామ్ వేసుకుని మ్యాచో బైక్ మీద రామ్ వస్తుంటే... ఆయన యాటిట్యూడ్, స్వాగ్ అభిమానులు, ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతుందని, రామ్, కృతిశెట్టిలపై పాటను చిత్రీకరిస్తున్నామని నిర్మాత శ్రీనివాసా చిట్టూరి తెలిపారు. ఆది పినిశెట్టి విలన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో అక్షరా గౌడ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. జూలై 14న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ భాషల్లో భారీ ఎత్తున విడుదల కానుంది.

# టైమ్ ట్రావెల్ కథతో..

కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న సినిమా 'బింబిసార'.'ఏ టైమ్ ట్రావెల్ ఫ్రమ్ ఈవిల్ టు గుడ్' అనేది ట్యాగ్ లైన్. ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై హరికృష్ణ కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో వశిష్ఠ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కేథరీన్ థ్రెసా, సంయుక్తా మీనన్ నాయికలు. ఈ సినిమాను ఆగస్టు 5న విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించారు. ఈ సందర్భంగా దర్శకుడు వశిష్ఠ్ మాట్లాడుతూ%%'కళ్యాణ్ రామ్ కెరీర్‌లోనే హై బడ్జెట్ మూవీ ఇది. టైమ్ ట్రావెల్ కథా నేపథ్యంతో తెరకెక్కించాం. సినిమాలో విజువల్ ఎఫెక్ట్‌లు, కీలకంగా ఉంటాయి. భారీ సెట్స్‌లో చిత్రీకరణ జరిపాం. సినిమా సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుంది' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం : చిరంతన్ భట్, ఎంఎం కీరవాణి, సినిమాటోగ్రఫీ : ఛోటా కె నాయుడు, ఎడిటర్ : తమ్మిరాజు, ఆర్ట్ : కిరణ్ కుమార్.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com